308173

D.C.

రోడ్డు మట్టిని తీసివేసే క్రేన్
★ 60 మంది కూలీలతో చేయు పనిని 6 గురు కూలీలతో చేయవచ్చును.
★ 5H.P. కరంట్ మోటారు లేక అవసరాలకు ఇంజన్‌తోనడపవచ్చును.
తయారు చేయువారు: ఫోన్: 51680
కర్వకా ఇండస్ట్రీస్
18.3.14, లాల్‌దర్వాజ, సికింద్రాబాద్—500258.

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
బుధ వారం
7-3-1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 65
సంచిక: 329
పుటలు: 6
వెల: 30 పైసలు

Does it matter where you buy your Diamonds?
It certainly does. Quality and Value are on firm foundation when you buy at
బావాలాల్ & కం.

ఆర్. టి. సి. ప్రత్యేక ఉద్యోగ పథకానికి రవాణాశాఖమంత్రి శ్రీ ఎ. వెంకటరెడ్డి ప్రారంభోత్సవంచేస్తూ శిక్షణ ఉత్తీర్ణులను అభ్యర్థులకు అందజేస్తున్న దృశ్యం. చైర్మన్ శ్రీ పి. నర్సింగరావు, ఎన్. ఎస్. సి. చైర్మన్ శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్‌చిత్రంలో ఉన్నారు.

కొత్తగూడెం సబ్‌కలెక్టర్‌పై చర్య తీసుకునే అధికారం అసెంబ్లీకి. ప్రభుత్వానికి లేదు

అడ్వొకేట్ జనరల్ అభిప్రాయం: శాసనసభలో గలాభా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6:

జనతాపార్టీకి చెందిన శాసనమండలి సభ్యుని నివాసంపై దురుద్దేశంతో దాడి చేయించినట్లు ఆరోపింపబడిన కొత్తగూడెం సబ్‌కలెక్టరు, తమకు గల ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేటు అధికారాలతో వ్యవహరించినందున, ఆయనను బదిలీ చేయడం లేదా సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి గానీ, శాసనసభకు గానీ లేదని, ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ శ్రీ పి. రామచంద్రారెడ్డి నేటి ఉదయం శాసనసభలో స్పష్టం చేశారు.

నిన్న సభలో ముఖ్యమంత్రి, సభాపతి లుంచిన హామీల మేరకు యివాళ ఉదయం అడ్వొకేట్ జనరల్‌ను రప్పించి సభవారు ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్నారు.

ఉదయం 8.50 నిముషాలకు గందరగోళం మధ్య వాయిదాపడిన శాసనసభ తిరిగి 10—10 నిముషాలకు సమావేశమయింది. సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి సభలో నిన్న వెలిబుచ్చిన సంశయాలపై తమ అభిప్రాయాన్ని యివ్వవలసిందిగా అడ్వొకేట్ జనరల్‌ను కోరారు.

అడ్వొకేట్ జనరల్ శ్రీ రామచంద్రారెడ్డి తమ అభిప్రాయాలను వెలిబుచ్చుదానికి లేచగానే ప్రతిపక్ష సభ్యులు అనేక ధర్మసందేహాలను లేవనెత్తడానికి ప్రయత్నించారు.

అంతట కాంగ్రెస్ (ఐ) సభ్యులు ఆర్. ఎస్. ఎస్. "డౌన్ డౌన్" అని నినాదాలు చేయగా, జనతా సభ్యులు ఈరన్నపై దురుద్దేశం సరిందాలని నినాదాలు చేశారు.

తర్వాత కొంత సద్దుమణిగాక, ప్రతిపక్షాల నాయకులు తమ సందేహాలను వెలిబుచ్చారు. వాటిపై అడ్వొకేట్ జనరల్ శ్రీ రామచంద్రారెడ్డి తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతూ, శాసనమండలి సభ్యుడు శ్రీ టి. వెంకటస్వయ్య ఇంటిపై జరిగిన దాడి గురించి తమ సలహా కోరబడిందని అన్నారు. కొత్తగూడెం సబ్‌కలెక్టర్ ఈ వ్యవహారంలో జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటుగా తమకు గల అధికారాలను వినియోగించి సోదా జరిపించారని అడ్వొకేట్ జనరల్ చెప్పారు. వెటో పాకీరీ నిరోధక చట్టం క్రింద ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేటుకు సోదా చేయించే, వారంట్‌లు జారీ చేసే అధికారాలుకలవని శ్రీరామచంద్రారెడ్డి అన్నారు.

ఆ చట్టం ప్రకారం ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేటుగా సబ్‌కలెక్టరుకు గల అధికారాలను సవాలు చేసే వీలులేదని, ప్రభుత్వానికి అప్పీలు చేసే సావకాశం కూడా లేదని అడ్వొకేట్ జనరల్ స్పష్టం చేశారు. ఈ సందర్భంలో ఆ అధికారిపై ప్రభుత్వం, శాసన సభ ఎట్టి చర్య తీసుకునే అధికారం లేదని, సస్పెండ్ చేయడం లేదా బదిలీ చేసే అధికారాలు లేవని ఆయన అన్నారు.

ఆ అధికారి దురుద్దేశపూర్వకంగా చర్య తీసుకున్నట్లు బుజువైతే ఆయనపై చర్య తీసుకునే అధికారం ఉన్నత న్యాయవ్యవస్థ, హైకోర్టుకు మాత్రమే వున్నాయని అడ్వొకేట్ జనరల్ స్పష్టపరిచారు.

ఇప్పుడు ఆ అధికారిపై ప్రభుత్వం చర్య గైకొంటే, న్యాయాధికారుల అమలు జోక్యం చేసుకున్నట్లు కాగలదని ఆయన అన్నారు. ఆ విధంగా న్యాయవ్యవస్థతో సంఘర్షణ, కోర్టు ధిక్కరణ జరగగలవని

(శేష పేజీ చూడుడు)

యు. పి. మంత్రివర్గ విస్తరణ: ఉపముఖ్యమంత్రిగా యాదవ్

లక్నో, మార్చి 6:

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ రెండవ దశలో ఈ రోజు ఉదయం ఉపముఖ్యమంత్రి, మరో పదిహేడు మంది మంత్రులు ప్రమాణస్వీకారం కావించారు. దీనితో ముఖ్యమంత్రి శ్రీ బనార్సీదాస్ సహా మంత్రివర్గ సభ్యుల సంఖ్య 25 కి పెరిగింది.

రాజభవన్‌లో ఉదయం 10 గం. 30 ని. లకు ఒకసారి, మధ్యాహ్నం 1 గం. 30 ని. లకు మరొకసారి ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగాయి. మొదటిసారి పది మంది మంత్రులు, రెండవసారి ఏనమండుగురు ప్రమాణస్వీకారం కావించారు. గవర్నరు శ్రీ జి. డి. తపాసే వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ రోజు ప్రమాణ స్వీకారం కావించిన 18 మందిలో నిడుగురు రాంనరేష్‌యాదవ్ మంత్రివర్గంలోని వారు. మిగతా వారు కొత్తవారు.

ఈ 25 మందిలో 12 మంది పూర్వపు జి. ఎల్. డి. కి, ఏనమండుగురు సి. ఎస్. డి. కి ముగ్గురు పంచ్చి పాం. గెస్‌కు చెందినవారు అన్నారు. మిగిలిన పార్టీలకుచెందిన వారు తలా ఒకరు ఉన్నారు.

ఏనమండుగురు సి. ఎస్. డి. మంత్రులలో ఏడుగురు కొత్త నాయకులని ఎన్నిక సమయంలో శ్రీ బనార్సీదాస్‌కు అనుకూలంగా వోటుచేశారు. కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఆదేశాలతో వారు మంత్రివర్గంలో చేరినట్లు తెలుస్తున్నది.

మంత్రుల శాఖల కేటాయింపు రేపు జరుగుతుందని ముఖ్యమంత్రి తెల్పారు.

రెండు ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగిన తర్వాత గూడా ఆయన పత్రికా విలేకరుల సమావేశానికి వారితో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ రామ్ నరేష్ యాదవ్‌తో సహా నేడు ప్రమాణస్వీకారం చేసిన పాత మంత్రివర్గంలోని మంత్రులు శ్రీ అబిద్ అలీ, శ్రీమతి కిరణ్ దావతి, శ్రీ మహమ్మద్ మహరాద్‌ఖాన్, శ్రీ శివంద్. ఇదివరలో సహాయ మంత్రులుగా పనిచేసిన శ్రీ శివిరాయ్ రెడ్డి సింగ్, శ్రీ కాజీ మొయినుద్దీన్‌లకు కేబినెట్ మంత్రులుగా పదోన్నతి ఇవ్వబడింది.

అయితే విస్తరింపబడిన మంత్రివర్గంలో జనతాపార్టీకి చెందిన మాజీముఖ్యమంత్రులు కాని, ప్రముఖ అసమ్మతి వర్గీయ నాయకులుగాని ఎవ్వరూ లేరు.

ముఖ్యమంత్రి శ్రీ బనారసీదాస్ కాబినెట్‌లో మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామ్ నరేష్ యాదవ్ ఉప ముఖ్యమంత్రిగా చేరారు.

శ్రీ రామ్ నరేష్ యాదవ్ మంత్రివర్గంలోని మాజీ స్థానిక స్వపరిపాలనాశాఖమంత్రి శ్రీ సత్యప్రకాశ్ మాలవీయా, మరొక అసమ్మతి వర్గీయ నాయకుడు శ్రీ హరికృష్ణ శ్రీవాత్సవల పేర్లు కేబినెట్‌లో ఉన్నప్పటికీ, వారిరువురు ప్రమాణ స్వీకారం చేయలేదు.

శ్రీ సత్యప్రకాశ్ మాలవీయా ప్రమాణ స్వీకారంపట్ల మొగ్గు చూపనప్పటికీ తొంద రేమీలేదు కనుక తాము ప్రమాణ స్వీకారం చేయబోవటంలేదని శ్రీ శ్రీవాత్సవ పత్రికలవారికి చెప్పారు.

జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత (1977 సాధారణ ఎన్నికల నుంచి) ఉత్తర ప్రదేశ్‌కు శ్రీ బనారసీదాస్ ముఖ్యమంత్రి. యు. పి. మంత్రివర్గ విస్తరణం మొదటి దశలో శ్రీ రామ్ నరేష్ యాదవ్ మంత్రివర్గంలోని ఆరుగురు సభ్యులలో ఏడుగురు 25 వ తేదీన శ్రీ బనారసీదాస్ ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన వారిలో ఉత్తరప్రదేశ్ విధాన సభ తాత్కాలిక సభాపతి శ్రీ జగన్నాథ్ ప్రసాద్, ఉత్తర ప్రదేశ్ విధాన పరిషత్ చైర్మన్ డా. నీరేంద్ర స్వరూప్, ఉన్నత పౌర, పోలీసు అధికారులు ఉన్నారు. అసమ్మతి వర్గీయ నాయకులు మాత్రం హాజరు కాలేదు.

గందరగోళం కారణంగా అసెంబ్లీ కొంత సేపు వాయిదా

తీవ్రమైన గందరగోళంకారణంగా రాష్ట్ర శాసనసభ మంగళవారం ఉదయం ప్రారంభమైన సమయాన 20 నిమిషాలకే కొంతసేపు వాయిదా పడింది.

సమావేశం ఉదయం 8—30 గంటలకు ప్రారంభమైన వెంటనే సభాపతి శ్రీ దివి కొండయ్యచౌదరి ప్రశ్నోత్తరాలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించగానే ప్రతిపక్షసభ్యులు శ్రీయుతులు ఎస్. జె. పాల్‌రెడ్డి, ఎం. వెంకయ్య నాయుడు ప్రభృతులు లేచి అత్యవసరం లెవిపారు.

అధికారపక్ష సభ్యులు శ్రీయుతులు సి. హెచ్. శ్యామలరావు, కె. వెంకట్రామయ్య ప్రభృతులు లేచి ఏదో మాట్లాడటం ప్రారంభించారు.

శాసన మండలి సభ్యుడు శ్రీ తోటకూర వెంకటస్వయ్య నివాసాన్ని ఇటీవల పోలీసులు సోదా చేసిన వివాదంలో సబ్ కలెక్టరుపై చర్య వ్యవహారం ముందు చేపట్టాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. అప్పటివరకు సభలో ఇతర కార్యక్రమాలు జరగకూడదన్నారు. ప్రశ్నోత్తరాలు చేపట్టాలని అధికారపక్ష సభ్యులు వాదించారు.

అధికార, ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వాగ్వివాదంలోకి దిగటంతో ఒక దశలో ప్రశ్నోత్తరాలు జరగకుండానే జరిగినట్లు భావించాలని, ప్రశ్నోత్తరాల సమయం ముగిసిందని సభాపతి ప్రకటించవలసి వచ్చింది. అంతకుముందు తాను సేనకుడుపని, నిబంధనలకు కట్టుబడిఉంటానని ప్రశ్నోత్తరాలను వాయిదా వేయడానికి సభ ఆంగీకరించినపుడు అలా చేయగలమని సభాపతి పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు ప్రశ్నోత్తరాలు వాయిదా వేయాలన్న పట్టు విడువలేదు. శ్రీయుతులు సి. సుందరయ్య, సి. హెచ్. రాజేశ్వరరావు ప్రభృతులు లేచి మాట్లాడబోయారు. గంద్రగోళంవలన ఎవరు ఏమీ మాట్లాడినదీ వినించలేదు. కామన్స్ సభాపతివ్యాఖ్యానించినట్లు తమను చూచేందుకు కళ్ళు, వినేందుకు చెవులు లేవని సభ ఎలా నిర్ణయిస్తే అలా నడుచుకోవటం, నిబంధనలకు పాటించటమే తమ కర్తవ్యమని సభాపతి అన్నారు.

ప్రశ్నోత్తరాలను వాయిదా వేయటం సభ ఉద్దేశ్యమా? అని సభాపతి ప్రశ్నించగా, "కాదు కాదు" అని అధికారపక్ష సభ్యులు కేకలు పెట్టారు.

"ఇది చెడు సాంప్రదాయం" అని ప్రతిపక్షాలలో ఒకరు వ్యాఖ్యానించటం విన్పించింది.

అధికార, ప్రతిపక్షాలవారు వివరికిలోచింది వారు మాట్లాడుతూ ఉండటం గమనించి సభాపతి ప్రశ్నోత్తరాలు సభా వేదికపై ఉంచేట్లు నిర్ణయిస్తూ ప్రశ్నోత్తరాల సమయం ముగిసిందని ప్రకటించారు.

"లేదు, లేదు" అంటూ ఒక్కుమ్మడిగా అధికార పక్ష సభ్యులు బిగ్గరగా కేకలువేశారు.

అధ్యక్షుడి జనరల్ శ్రీ పి. రామచంద్రారెడ్డి, న్యాయ సలహా నిమిత్తం సభకువచ్చి ఆశీనులై ఉన్నారు.

సభా కార్యక్రమాలు జరగకుండా ఇరుపక్షాల సభ్యుల కేకలు, గంద్రగోళం కొనసాగుతూ ఉండగానే సభావతి సభను 9.30 గంటల వరకు వాయిదా వేశారు.

సిమెంట్ కొరత: చెన్నారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6:

సిమెంట్ కంట్రోలర్‌చేసే కేటాయింపులు తగ్గిపోవడం వల్ల, గిరాకీ పెరగడం వల్ల రాష్ట్రంలో కొంతమేరకు సిమెంట్ కొరత ఉన్నదని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి తెలియ జేశారు.

శాసనసభలో మంగళవారంనాడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి ఆడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధాన మిస్తూ, ప్రతిమూడు మాసాలకు ఆరు లక్షల టన్నుల సిమెంట్ అవసరమై ఉండగా, సిమెంట్ కంట్రోలర్ సగటున మూడు లక్షల టన్నులు మాత్రమే కేటాయిస్తున్నట్లు చెప్పారు.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం లీను కొన్ని చర్యలను వివరిస్తూ శ్రీ చెన్నారెడ్డి ఇలా అన్నారు:

"నీటి పారుదల ప్రాజెక్టులు, ప్రభుత్వ శాఖలు, తదితర సంస్థల అవసరాలను, స్వేచ్ఛా విక్రయవర్గం క్రింది వినియోగదార్ల అవసరాలను తీర్చటానికిగాను ప్రతి మూడుమాసాలకు 2.50 లక్షల టన్నుల అదనపు సరిపడా లాన్ని కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాపార సంస్థ 1—1—1979 తేదీ నుండి రాష్ట్రంలో సిమెంటు పంపిణీ బాధ్యతను చేపట్టింది. వివిధ వినియోగదార్లకు సిమెంటును సమానంగా పంపిణీ చేయటానికిగాను ఈ సంస్థ పరిశ్రమల శాఖ డైరెక్టరును సంప్రదించి తగు ఏర్పాట్లు చేసింది. కేంద్రం నుంచి మనం ఆశిస్తున్న అదనపు సిమెంటు కేటాయింపులు లభించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాపార సంస్థ పంపిణీ విధానాన్ని క్రమబద్ధం చేయడం జరిగాక వినియోగదార్ల పూర్తి అవసరాలు తీరగలవని ఆశించబడుతున్నది."

జంటనగరాలలో రైల్వే బుకింగ్ ఏర్పాటుకు సూచన

సికింద్రాబాదు, మార్చి 6:

సికింద్రాబాదులోనే ఎక్కువగా బుకింగ్ ఆఫీసులు తెరువడం కంటే జంటనగరాల్లో అడిట్స్, పత్తర్ గట్టీ, బేగంపేట విమానాశ్రయం, ఇండియన్ ఎయిర్ అయన్సు సిటీ ఆఫీసు, మొదలయిన స్థలాలలో తెరిస్తే ప్రయాణికులకు ఎక్కువ సౌకర్యము ఉంటుందని లోడ్డు రవాణాశాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు దక్షిణ మధ్య రైల్వే అధికారులకు సూచించారు.

ఆయన సికింద్రాబాద్ సేవ సన్‌లో రు.1.3 లక్షలతో నిర్మించిన రెండవ తరగతి బుకింగ్ ఆఫీసుకు ప్రారంభోత్సవం చేస్తూ నవజీవన్ నగర్ రెవల్ క్రాసింగ్, బేగంపేటు వద్ద హైవర్బ్రిడ్జి కటడం ఎంతైనా అవసరమని చెప్పారు.

జనరల్ మేనేజరు శ్రీ టి. ఎం. తామస్ స్వాగతం పలికారు. శ్రీ ఎం. సి. కుందా స్వాగతం పలికారు. డి. ఆర్. ఎం. శ్రీ కె. కె. ఆర్. రావు వందన సమర్పణ చేశారు.

ఓంకార్‌పై దాడి: 3 నాటు బాంబులు స్వాధీనం

హైదరాబాదు, మార్చి 6

సోమవారము రాత్రి పి. పి. ఐ. (ఎం) శాసన సభ్యుడు శ్రీ ఎం. హోంకార్‌పై నిసిరిన నాటు బాంబులలో మూడింటిని పోలీసులు స్వాధీనము చేసుకున్నారు.

ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి సోమవారము రాత్రి అనారోగ్య నిమిత్తం శ్రీ హోంకార్ నివాస గృహానికి వచ్చి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

చైనా సేనలు పూర్తిగా వైదొలగితే చర్చలకు వియత్నాం సంసిద్ధత

బాంగ్‌కాక్, మార్చి 6

చైనా తన భూభాగం నుండి సేనలను పూర్తిగా ఉపసంహరిస్తే తాము వెంటనే చైనాతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు వియత్నాం ప్రకటించింది. కాని సేనలను ఉపసంహరిస్తున్నట్లు చైనా చేసిన ప్రకటన పట్టి బూటకమని తేలే పక్షంలో యుద్ధం కొనసాగుతుందని వియత్నాం హెచ్చరించింది.

వియత్నాం విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి చేసిన ఈ ప్రకటనను గురించి రేడియో హనోయ్ తెలియ జేసింది. పరస్పరం అంగీకరింపబడిన సరిహద్దులో తన భాగం వైపుకు చైనా నిజంగ తన సేనలన్నిటినీ ఉపసంహరిస్తే తక్షణం చర్యలు ప్రారంభించడానికి వియత్నాం సిద్ధమేనని ఈ ప్రకటన తెల్పింది.

చైనీయులు తమపై దుర్మార్గమైన దాడి జరిపినట్లు ఈ ప్రకటనలో ఆరోపింపబడింది.

విజయాన్ని సాధించిన తర్వాత తమ సేనలు వియత్నాం నుండి తిరిగి వెనకటి స్థానాలకు వస్తున్నట్లు చైనా ప్రకటించింది. వియత్నాం ఉపవిదేశాంగ మంత్రులస్థాయిలో చర్చలు జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు రేడియో హనోయ్ చేసిన ప్రకటనకు పెకింగులో అధికారులు ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

చైనా వియత్నాం సేనల మధ్య నేడు ముఖ్యంగా లాంగ్‌సాన్ ప్రాంతంలో యుద్ధం కొనసాగినట్లు తెలుస్తున్నది. చైనా సేనలను ఉపసంహరించే సూచన లేవీ కనబడటం లేదని హనోయ్‌లో వియత్నాం వర్గాలుతెల్పాయి.

రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నెవ్, హంగేరీ నాయకుడు శ్రీ జానోస్కదార్ నేడు మాస్కోలో సమావేశమై వియత్నాంపై చైనా దురాక్రమణను తీవ్రంగా ఖండించారు. చైనా బేషరతుగా తన సేనలను పూర్తిగా ఉపసంహరించాలని, సరిహద్దులో వియత్నామీయులను కవ్వించే చర్యలకు స్వస్తి చెప్పాలని, అప్పుడే అక్కడ శాంతియుత పరిస్థితి ఏర్పడుతుందని వారు తెల్పారు.

ఢిల్లీలో విద్యార్థుల ఊరేగింపు

న్యూఢిల్లీ, మార్చి 6:

శ్రీఘ్ర గతిన విద్యా సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్‌కు చెందిన వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పార్లమెంటు హౌస్‌కు సమీపాన గల బోట్ క్లబ్ వరకు నేడు ఊరేగింపు తీశారు.

దేశం నలుమూలలనుండి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు నినాదాలతో కూడిన అటలు, రాపెలు జండాలు పట్టుకుని రాజఘాట్ వద్ద గల మహాత్మా గాంధి సమాధి నుంచి సామూహిక పూలదండ గింపు తీశారు. బోట్ క్లబ్‌వద్ద పుష్పగింపు ర్యాలీగా మారింది.

శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్‌పేట్లాలో ఫిబ్రవరి 17వ తేదీన జ్యోతిని వెలిగించి ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు.

అనంతరం 10 లక్షల మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల సంతకాలు కల ఒక పిటిషన్‌ను లోక్‌సభ స్పీకర్ శ్రీ కె. ఎస్. హెగ్డేకు సమర్పించారు.

జూన్‌దాకా పంచాయతీరాజ్ ఎన్నికలు వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6:

పంచాయితీరాజ్ ఎన్నికలు ఈ మే మొదటి వారం నుండి జూన్ మొదటివారందాకావాయిదా పడతాయి. శాసనసభ కాంగ్రెసు పక్షంసభ్యులు మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అధ్యక్షతను సమావేశం అయినప్పుడు ఈ అభిప్రాయం వ్యక్తం అయింది. జూన్‌లో ముందు సమితి అధ్యక్షులు, సభ్యుల ఎన్నికలు, తరువాత జిల్లాలో మునిసిపల్ కౌన్సిల్ ఎన్నికలు, చివరి దశలో సర్పంచుల ఎన్నికలు జరుపుతారు. జిల్లా పరిషత్తు ఎన్నికలు కూడా ఈ దశలోనే జరుపుతారు. 3 వ దశ జూలైలో ఉండవచ్చు. విద్యా మంత్రి బి. వెంకట్రామరెడ్డి మే నెల అంతా కళాశాల పరీక్షలు ఉంటాయని, 18 ఏళ్ళు పైబడిన వారికి వోటింగ్ హక్కు ఇచ్చినప్పుడు వారు దానిని చెలాయించే అవకాశం కూడా ఇవ్వాలని కోరుతున్నారని అవిధంగా ఇవ్వటం సమంజసమని సూచించినట్లు తెలుస్తోంది. చర్చలోపాల్గొన్న ముఖ్యమంత్రితోబాటు అందరూ ఈ భావాన్ని వ్యక్తపరచారు. మంత్రివర్గం మళ్ళీ సమావేశమై ఇదివరకు చేసిన నిర్ణయాన్ని స్థిరంగా మార్చవలసి ఉంటుంది.

రాష్ట్రం సాధించిన ప్రగతి

హైదరాబాదు, మార్చి 6:

ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి నాయకత్వంలో ఆయన మంత్రి వర్గం అధికారము స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా 1979 మార్చి 6వ తేదీన ఆకాశవాణి, హైదరాబాదు కేంద్రం నుంచి ఆయన ప్రసంగిస్తూ ఈ ఏడాది కాలంలో రాష్ట్రం అనేక ఇబ్బందులు నెదుర్కొన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వము వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతూ ముందడుగు వేయగలిగిందని అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన భూమి స్వాధీన పట్టాల్పున సందర్భంగా పేద ప్రజలకు 1.7 లక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

గత సంవత్సర కాలములో 54,000 నేల మంది నిరుద్యోగ యువకులకు ప్రయోజనం కలిగే విధంగా రు. 14 కోట్ల ఖర్చుతో ప్రత్యేక ఉపాధి కల్పన పథకాలను ప్రారంభించారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాదు సాత నగరం అభివృద్ధికి రు. 36 కోట్ల ఖర్చుతో సమగ్ర పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు.

ఈనెల్లోనే జాతీయస్థాయిలో ఉభయ కాంగ్రెస్‌ల విలీనం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6:

జాతీయ స్థాయిలో రెండు కాంగ్రెసుల కలయిక ఈ నెల మధ్యలోగా జరుగ గలదని రాష్ట్ర స్థాయిలో పరిశీలన కార్యక్రమము ప్రారంభం కాగలదని రాజకీయ వర్గాల వారు భావిస్తున్నారు. స్పెషల్ కోర్టుల బిల్లు ప్రతిఘటనలో కాంగ్రెసు వారి సహాయాన్ని పార్లమెంటులో పొందడానికి శ్రీమతి ఇందిరా గాంధి ఇప్పుడు విలీనానికి అంగీకరించడమే అనుకుంటున్నారు. ఇంత వరకు ఆమె కుమారుని పక్షంవైపు ఆమె ఈ వ్యవహారంలో పక్షపాత నడక నడిచినా ఇప్పుడు శరవేగంతో పనులు జరుగాలని కోరుతోందంటున్నారు.

పూర్వ ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు ఖైరతాబాదు బెంగుళూరు వెడుతున్నారు. ఆయన కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సుతో కలుసుకుంటారని, ఉభయ కాంగ్రెసుల విలీనాన్ని గూర్చి వారు మాట్లాడుతారని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాజకీయాల్లో మరుగ్గా పాల్గొనాలని ఆయనపై ఆయన సహచరులు కోరుతున్నారని అభిప్రాయపడింది. మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇక్కడకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి, రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాల గూర్చి మాట్లాడుతారని నరసింహారావు ఆసక్తిగల అభిప్రాయపడ్డారు.

త్వరలో అమెరికానుండి అణుఇంధనం

బొంబాయి, మార్చి 6:

తారాపూర్ అణుశక్తి కేంద్రానికి కావలసిన అణు ఇంధనం భారత దేశానికి త్వరలోనే దిగుమతి అవుతుందని, దీనికి అమెరికా విదేశాంగ విధానానికి గాని, న్యూక్లియర్ పాలసీకి గాని ఏవిధమైన సంబంధం లేదని భారత దేశంలోనిఅమెరికా రాయబారి డాక్టరు రాబర్ట్ ఎన్. జాన్‌సన్ జరిగిన ప్రెస్ క్లబ్ సభలో స్పష్టము చేశారు. అమెరికా అణు శక్తి కార్యదర్శులు కమిషన్ ప్రభుత్వాన్ని కొన్ని సందేహాలను నివారించడానికి కోరిందని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి మద్రాసు, ఢిల్లీ పర్యటన

హైదరాబాదు, మార్చి 6

ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి మార్చి 9వ తేదీ రాత్రి హైదరాబాదు నుండి విమానములో బయలుదేరి మద్రాసు వెళ్ళారు. మరునాటి రోజు మధ్యాహ్నం తిరిగి మద్రాసు చేరుకుంటారు. మార్చి 11 ఉదయము 6 గంటలకు మద్రాసు నుంచి బయలు దేరి ఢిల్లీ వెళ్ళారు. మార్చి 12 రాత్రి హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఆర్. టి. సి. సామర్థ్యం పెరగాలి: మంత్రి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6:

ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖమంత్రి శ్రీ ఎ. వెంగళరెడ్డి రోడ్డు రవాణాసంస్థ పని, సామర్థ్యం, సిబ్బంది ప్రవర్తన మెరుగుపరచుకోవాలని హితవు ఇచ్చారు. మంత్రి రోడ్డు రవాణా సంస్థ స్వయం ఉపాధి పథకం క్రింద 22 తల్లాలకు బస్సులను నిర్వహించే హక్కు ఇచిన బస్సుల విడుదలకు ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా అన్నారు.

బస్సులను జాతీయం చెయ్యడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. రమీజాబీ వ్యవహారం నుంచి ఈ ఏడాది లో తమ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు హరిజనులకు, గిరిజనులకు విన్నీ సహాయ కార్యక్రమాలు ప్రారంభించినదని అందులో ఇది భాగమని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ పాలసాని నరసింగరావు ఈ పథకం క్రింద 2400 మందికి తమ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సహాయ సంస్థ, వెనుకబడిన జాతులు, హరిజన సహాయ సంస్థ, పారిశ్రామిక సంస్థ ఈ పథకానికి ఆర్థికంగా తోడ్పడుతున్నవి వన్నారు. వచ్చే ఏడు ఈ పథకంక్రింద 300 బస్సులు, మామూలుగా 1500 బస్సులు కొత్తగా రానున్నవన్నారు. పల్లె కళ్ళకు బస్సు పథకం క్రింద ఇంతవరకు 180 బస్సులు వేశామనీ, మార్చి ఆఖరుకు మరో, ఇరవయ్యో, ముప్పయ్యో నడపగలమనీ అన్నారు.

శ్రీ టి. అమృతరావు 35 లక్షల రూ. లకు శ్రీ బాబూరావువర్మ 35 లక్షలతో రు. 15 లక్షలకు ఆర్థిక సహాయ సంస్థ అధ్యక్షులు శ్రీ కె. విల్. ఎస్. ప్రసాద్‌కు చెక్కులు ఇచ్చారు. ఆయన కోటి రూ. లకు చెక్కును బుసంగా శ్రీ నరసింగరావుకు అందజేశారు. శ్రీ ప్రసాద్ తమ సంస్థ 30 కోట్ల రూ. ల పరిశ్రమాభివృద్ధికి పెటుబడి ఇస్తున్నదన్నారు. సామ్య తమది, మోకు రవాణా సంస్థది అన్నారు.

ఆర్. టి. సి. జనరల్ మేనేజరు శ్రీ ప్రభాకరరావు వందన సమర్పణ చేశారు.

కలకత్తా, మార్చి 6:

నగరానికి ఉత్తర నీవారునుండి ప్రయాణీకులతో కిక్కిరిసి వస్తున్న బస్సు కాస్పూర్ ప్రాంతంలో పవర్ గ్రిడ్డు సబ్‌స్టేషన్ అంతా సిమెంటు హుద్దులకు గుద్దుకొని బోల్తా పడగా 48 మందికి గాయాలు తగిలాయి. అందులో 28 మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. డ్రైవరు, కండక్టరు పరారయ్యారు.

THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
మొదట మెయిన్‌రోడ్డు, శేక్ పేరియా,
నుంగంబాకం, మదరాసు-600 034
(పళ్లువరుశోటము ప్

బహిరంగ ప్రకటన

నల్గొండ జిల్లా, రామన్నపేట తాలూకా, రామవాపురం కాపురస్థులైన శ్రీ బొబ్బల రామ లక్ష్మారెడ్డి మరియు శ్రీ చట్టు నమ్మకమ్మ కాని ఆతని రెండవ భార్య సుగుణమ్మ, కలసి కూర్చెల్ల గ్రామ సర్వేనంబరులో వర్వే నెంబర్లు 540, 541, మరియు 544 గలిగి మొత్తం 24 ఎకరముల విస్తీర్ణం గల వ్యవసాయ పొట్ట భూములను అమ్ముటకు, మరియు అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నించు చున్నట్లు తెలియ వచ్చినది. ఈ విషయములో నా క్లయింటయిన ఆతని భార్య శ్రీమతి సుశీలమ్మ, మరియు ఆతని ద్వారా కల్గిన కుమార్తె అండాళ్లు, ఇట్టి బహిరంగ ప్రకటన ద్వారా తెలియ జేయడ మేమనగా ఇట్టి అమ్ముట ప్రస్తుతము సగమమ్మ పేరుమీదా జెనాలిగా వున్నమాట వాస్తవమేనని, అవి ఆమి/ వారి యొక్క ప్రత్యేక లేదా స్వంత ఆస్తులు కావనియు, వివిభక్త కుటుంబానికి చెందిన వనియూ, ఇట్టి విషయము లేండ్ సీలింగ్ డిక్లరేషన్ ప్రొసీడింగుల యందు చేర్చబడి, ఆమోదింప బడి వుండి, దానిపై జీవించే హక్కునూ, నాక్లయింటు పొంది వున్నందున అందులో గల తమ హక్కుల రక్షణకై తగిన లీగల్ చర్య తీసుకొన ఉద్దేశిస్తున్నారు.

అందువల్ల ఇట్టి ఆస్తిని ఎవరైనా కొనదల్చిన వారున్న ఎడల అందుకు సంబంధించిన రాలావాదేవీలు విక్రయం జరుగకుండా జాగ్రత్త పడవలసిందిగానూ, అట్టి లావాదేవీలు, విక్రయాలు చట్టరీత్యా చెల్లుబాటు కాజాలవని ఇందు మూలంగా ముందుగానే హెచ్చరించడమైనది.

బోనాల కృష్ణారావు
హైదరాబాద్, అడ్వకేటు,
మార్చి 5, 1979.

అడ్రసు—
సెంపుల్ స్ట్రీట్,
నిక్కడపల్లి,
హైదరాబాదు—20.
ఫోన్ నెంబరు : 62750.

ఆర్థిక అవకాశాలు న్యాయంగా పంపిణీ: వాల్డ్‌హీం విజ్ఞప్తి

మనిలా, మార్చి 5 :

విశ్వవ్యాప్తంగా ఆర్థిక రంగానికి సంబంధించిన అవకాశాలను మరింత న్యాయంగా పంపిణీ చేయడానికి ఆసియా, పసిఫిక్‌లోని దేశాలు సహకరించాలని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి శ్రీ కుర్ట్ వాల్డ్‌హీం కోరారు. ప్రపంచ పరిస్థితి ఎక్కువ ఆశాజనకంగా లేకపోయినా ఆసియా, పసిఫిక్‌లలోగల 41 దేశాలకు నిరాశ కలుగవలసిన అవసరంలేదని చెప్పారు. ఈ రాజ్యాల ఆర్థిక, సాంఘిక విషయాల మండలి 35 వ సమావేశానికి పంపిన సందేశంలో స్వతంత్ర, శాంతియుత ప్రపంచంలో మేలయిన జీవనం సృష్టించుకోవడంలో విజయం సాధించాల్సివుందని నొక్కి చెప్పారు.

"ద్వితీయ అభివృద్ధి దశకం ముగియవస్తున్నది. తృతీయ దశకం ప్రారంభానికి వ్యూహం సిద్ధమవుతున్నది. ఆసియా, పసిఫిక్ (ఎస్కాప్) దేశాలకు చెందిన ఈ మండలిని బాగా పటిష్ఠం చేయాలి. ఇది సమితి పునర్వ్యవస్థీకరణలో భాగం కావాలి" అని వివరించారు.

సుమారు 400 మంది ప్రతినిధులు, పరిశీలకులు హాజరవుతున్న ఈ సమావేశం ఈనెల 16 వరకు జరుగుతుంది.

వివాహం

హైదరాబాదు, పాల్కురికి వాస్తవ్యులు శ్రీ షాబాద్ సిద్ధ రామప్ప దంపతుల ఆధ్వర్యంలో శ్రీ ఎస్. బసవరప్ప కుమారుడు శ్రీ ఎస్. రమేషునకు చిరంజీవి సౌభాగ్యవతి అన్న పూర్ణకు ఫిబ్రవరి 28 న రాజేగంజి, లాలాగుడి వద్ద వివాహం జరిగింది. వధువు కైలాసవాసి శ్రీ బద్రి వీరప్ప కుమార్తె. అనేక మంది పెద్దలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రకటన

మా క్లయింటర్సు సర్వశ్రీ సి. ఎస్. రావు, సి. యల్. మూరెడ్డి మరియు కె. కేశవరెడ్డి గారలు హైదరాబాదులోని, బంజారా హిల్స్, రోడ్డు నెం. 1 లోని 6-3-345/2 మున్సిపల్ నంబరు గల బంగ్లా కాంపౌండు ఆవరణలోని బంగ్లా నమరించి వున్న ఖాళీ స్థలములో సుమారు 1800 చ. గ.లు అడే-నెంబరు బంగ్లాలో నివసిస్తున్న లేటు నవాబు ఆస్కర్ ఆలీఖాన్ గారి కుమారుడు శ్రీ అబ్బాస్ ఆలీఖాన్ గారి నుండి విడివిడిగా మూడు ప్లాటులుగా కొనుటకు అంగీకరించి సేలు ఎగ్రిమెంట్లు వ్రాసికొని యున్నారు. ఈ విషయమై వివరికయినా ఇట్టి అభ్యంతరం గాని, హక్కులు గాని యున్న యెడల, బహిరంగ ప్రకటన తేదీ నుండి 10 దినములలోగా మా దృష్టికి తీసుకురావలయును. ఇట్టి అభ్యంతరము తెలపని యెడల ఇట్టి విక్రయంలో పూర్తి చేసుకోబడునని యిందుమూలముగా తెలుపనైనది.

ఇట్లు
ఎం. ఆర్. కె. చౌదరి
ఇ. ధర్మారావు
అడ్వకేట్సు.

దిగ్విజయము

ఆహ్వానము

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవములు

యాదగిరిగుట్టలో

తేది 7—3—1979 బుధవారము : తిరు కల్యాణము
తేది 8—3—1979 గురువారము : దివ్య విమాన రథోత్సవము కలవు

భక్తిశ్రద్ధలతో వారి పై ఉత్సవములు సేవించి తరించండి.

తేది 5—3—79 నుండి 9—3—79 లో సుప్రసిద్ధ కవి—పండితుల, సంగీత సాహిత్య—హరికథ—గాత్ర—కచేరీలు—కూచి పూడి నృత్యములు ప్రదర్శింపబడును.

భక్తులు పై ఉత్సవ కార్యక్రమములలో పాల్గొని భగవద్దర్శనమును పొంది తరింప మనవి.

దేవస్థాన పాలక వర్గము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇరిగేషన్ అండ్ పవర్ (ప్రాజెక్టు విభాగము) శాఖ

ఎన్. ఎస్. కుడి కాలువలు (డ్యామ్ యూనిట్)

సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి కార్యాలయం, ఎన్. ఎస్. డ్యామ్ సర్కిల్.

టెండరు నోటీసు No. 7/SE/NSDC/78—79 తేది 1—3—79

గడువు తేది 2-4-1979 సా. 4-00 గం.

ఎన్. ఎస్. డామ్ సైలోకే స్లోప్‌కు మరియు బకెట్‌కు మరామతుల పనులకు అవసరమగు ఈ క్రింది epoxy resins, hardners మరియు యితర సామగ్రిని సరఫరా చేయుటకై సీలు వేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీర్, ఎన్. ఎస్. డామ్ సర్కిల్, హిల్‌కాలనీ (పోస్టు), నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ 508202 వారిచే 2.4.1979 సా. 4.00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సా. 4.15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, యితర డాకుమెంట్లను ప్రతి సెట్టుకు రు. 5.25 ల వంతున నగదుగా లేదా మనిఆర్డరు ద్వారా చెల్లించి ఈ ఆఫీసునుండి 15.3.79 నుండి 20.3.79 వరకు ఆఫీసు పని వేళలో పొందవచ్చును. ఈ డబ్బు ఎటి పరిస్థితిలో తిరిగి యివ్వబడదు. పోస్టు ద్వారా టెండరు షెడ్యూళ్లు పంపినపుడు అవి చేరకపోయిన యెడల డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

ఈ క్రింది నిబంధనలను సంతృప్తి పర్చుగల కంపెనీలు మాత్రమే ఈ సామగ్రి సరఫరాకు రేట్లు తెలియపర్చవచ్చును.

1) సంస్థలు, ఏపాక్సి మెటీరియల్సు తయారూ చేయుటకు డైరెక్టరు జనరల్ ఆఫ్ టెక్నికల్ డెవలప్‌మెంటువారి గుర్తింపబడిన బాటిళ్లలో నమోదై యుండవలెను.

2) సంస్థ ఏపాక్సి మెటీరియల్సు తయారూ చేయుటకు డైరెక్టరు జనరల్ ఆఫ్ టెక్నికల్ డెవలప్‌మెంటువారి గుర్తింపబడిన బాటిళ్లలో నమోదై యుండవలెను.

3) సామగ్రియొక్క పనితనమునకు గూర్చి పూర్వము వాటి వినియోగించిన వారి నుండి కాలము, స్థలము, ఉపయోగించిన ప్రదేశమును సూచిస్తు సర్టిఫై చేసి యుండవలెను. ఈ మేరకు సర్టిఫికేట్లు జతపర్చవలెను.

4) సెంట్రల్ వాటర్ పవర్ రీసర్చ్ స్టేషన్, పూనె వారిచే సామగ్రి సర్టిఫై చేయబడి యుండవలెను.

Sl. No.	Description of material	Qty.	Approximate amount of supply	Amount of EMD at 2½%	Period of supply
1.	Dobeckot 504 or its equivalent	1620 kgs.	Rs. 1,40,000	Rs. 3500	One Month
2.	Dobeckot E 4 or its equivalent	195 kgs.			
3.	Hardner 750 or 758 or its equivalent.	220 kgs.			
4.	Hardner EH 411 or its equivalent.	50 kgs.			
5.	Thinner	20 kg.			
6.	Hydrochloric acid.	2 No. Jars			

(సం) సి. నారాయణరావు,
సూపరింటెండింగ్ ఇంజినీర్,
ఎన్. ఎస్. డామ్ సర్కిల్

వచ్చే ఏడు మరో 70 సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 6:

సాంఘిక సంక్షేమశాఖకు సంబంధించి రు. 4799.15 లక్షల పద్దును సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖల మంత్రి శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు నేడు శాసనసభలో ప్రతిపాదించారు. ఇందులో షెడ్యూల్డ్‌కులాల సంక్షేమానికి, సాంఘిక భద్రతా కార్యక్రమాలు, తదితర సంక్షేమ పథకాలకు రు. 3366.17 లక్షలు కేటాయించారు.

హరిజన సంక్షేమానికి రు. 3038.36 లక్షలు, ఉపాధి కల్పన కార్యక్రమాలకు రు. 200 లక్షలు ఖర్చు చేస్తారు.

ఈ పద్దు క్రింద 78—79 లో రు. 3866.17 లక్షలు ఖర్చు చేసారు.

రాష్ట్రంలో షెడ్యూల్డ్‌కులాలు, తెగలు ఇతర బలహీనవర్గాల వారికి ఇళ్ల నిమిత్తం 77—78 ఆఖరుకు భూమి సేకరణకు రు. 16 కోట్లు పైగా ఖర్చుతో 433737 ఎకరాలు సేకరించారు. ప్రభుత్వ భూమి 1730121 ఎకరాలు కూడా పంచారు. 77—78 లో రు. 507 లక్షలు కేటాయించాలని భావించారు.

గ్రామాలలో పొర పొకర్యాల కల్పనకు 79—80 లో రు. 49.4 లక్షలు కేటాయించారు.

షెడ్యూల్డ్‌కులాల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి వివిధ పథకాల క్రింద గత సంవత్సరం వరకు రు. 2341.49 లక్షలు బుణాలు ఇచ్చారు. షెడ్యూల్‌కులాల ఆర్థిక సంస్థ రు. 25.77 లక్షలు అప్పులు ఇచ్చింది.

మిగులు భూమిని పొందిన వారికి ఆర్థిక సహాయం పథకం క్రింద 78—79 లో రు. 9.65 లక్షలు ఇచ్చారు. బలహీనవర్గాలకు చెందిన నిరుద్యోగులకు ఉపాధికల్పన కార్యక్రమాలు, శిక్షణపథకాల క్రింద జరుగుతున్న కృషిని మంత్రి వివరించారు.

పాకీ పనివారికి ప్రత్యామ్నాయ వృత్తుల కల్పనకు 79—80 లో రు. 1 లక్ష కేటాయించారు.

కర్నూలు జిల్లాలో రాయలసీమ అభివృద్ధి మండలి పథకం క్రింద ప్రారంభించబడిన పంచాయితీరాజ సంస్థల నిధుల నుంచి ప్రత్యేకించబడిన 15 శాతం పైకాలతో నిర్వహించబడుతున్న దుస్తుల తయారీ కేంద్రాలు రెండు గత ఏడాది సాంఘిక సంక్షేమ శాఖకు బదిలీ అయ్యాయి. వీటిని ఒంగోలుకు, రాయచోటికి తరలించారు. ఇప్పుడీ కేంద్రాలు షెడ్యూల్డ్‌కులాలు, తెగల కేంద్రం, సాధారణ కేంద్రం అల్పకాలిక సిబ్బందితో నడుస్తున్నాయి. డైరెక్టరు, పూర్తికాలపు సిబ్బంది యితరులకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. అటే మరో రెండు కేంద్రాలను ఒకటి విశాఖపట్టణం లోనూ, మరొకటి తిరుపతిలోను ప్రారంభించే విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ప్రాథమిక పాఠశాలలో షెడ్యూలుకులాల పిల్లలను ప్రోత్సహించే పథకం క్రింద రు. 4 లక్షలు కేటాయించారు.

షెడ్యూల్డ్‌కులాల విద్యార్థులకు 78—79 లో 275 కొత్త హాస్టళ్లు ప్రారంభించారు. 79—80లో 60 మంది వంతున నివాసితులు గల 70 కొత్త హాస్టళ్లను తెరుస్తారు. ఇప్పుడున్న హాస్టళ్లలో ఆదివారం రు. 5 చేల మందిని చేర్చుకుంటారు.

ఈ శాఖ ఆధ్వర్యంగా 1322 పాఠశాల హాస్టళ్లు, 68 కళాశాల హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో 253 హాస్టళ్లకు సొంత భవనాలు ఉన్నాయి. 293 భవనాల నిర్మాణం సాగుతోంది.

వృద్ధాప్యం పింఛనుల క్రింద 79—80లో రు. 151 లక్షలు, భిక్షాటన నివారణ చట్టం అమలుకు రు. 30 లక్షలు కేటాయించారు. ఆత్యాచారాలకు గురయిన వారికి సహాయంగా రు. 16.50 లక్షలు, వెట్టి చాకిరి పునరావాసం క్రింద రు. 2.41 లక్షలు ప్రత్యేకించారు.

కులాంతర వివాహాల ప్రోత్సాహ పథకం క్రింద 79—80 లో రు. 8 లక్షలు కేటాయించారు.

వివిధ అభివృద్ధిశాఖల క్రింద షెడ్యూల్ కులాల వారికి ఉపప్రణాళిక క్రింద 79—80 లో రు. 636.01 లక్షలు కేటాయించారు.

రు. పది లక్షలతో బాలల సంక్షేమనిధి ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 6 :

స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి రోడా మిస్త్రీ ఆ శాఖ నిమిత్తం రు. 301.18 లక్షల పద్దును శాసనసభలో ప్రతిపాదిస్తూ రు. 10 లక్షలతో బాలల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పద్దులక్రింద చేసిన కేటాయింపులు ఈ దిగువ విధంగా వున్నాయని మంత్రి వెల్లడించారు.

స్త్రీ సంక్షేమం : 145.28, కుటుంబ మరియు శిశు సంక్షేమం : 124.99, ఆదివాసీ ప్రాంతాలు—ఉప ప్రణాళిక : 0.90.

వెనుకబడిన తరగతుల కమిషను స్త్రీలను వెనుకబడిన వర్గంగా పరిగణించినందున స్త్రీలు, బాలలు తమ అవసర్థలు అధిగమించేందుకుగాను ప్రత్యేక కేటాయింపు చెయ్యటానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది.

1979 సంవత్సరాన్ని అంతర్జాతీయ బాలల సంవత్సరంగా 79 జనవరినుండి 66 బాలవాడిలు, 66 శిశు సంరక్షణకేంద్రాలు ప్రారంభించటానికి రూ. 12.65 లక్షలు మొత్తం మంజూరు చేయబడింది. 1978—79 లో రూ. 25.00 లక్షల మొత్తం మంజూరయింది.

బాలల సంక్షేమ నిధిని రూ. 10 లక్షలతో ఏర్పాటు చేయబడుతున్నది. 1979—80 లో ఈ కార్యక్రమం కొనసాగటానికి రూ. 5.64 లక్షల మొత్తాన్ని సమకూర్చటం జరిగింది.

స్త్రీ, శిశు సంక్షేమశాఖ అమలు పరుస్తున్న వివిధ పథకాలు ప్రధానాంశాలు క్లుప్తంగా ఈ దిగువ తెలుపబడ్డాయి:

1. స్త్రీ సదనాలు (4) :

దుస్థితిలోవున్న స్త్రీలకు వెంటనే ఆశ్రయం, రక్షణ సమకూర్చి వారికి మానసికంగాను, ఆర్థికపరంగాను పునరావాసం కల్పించడానికి స్త్రీ సదనాలు ఉద్దేశించబడ్డాయి.

350 మందికి వసతితో 4 స్త్రీ సదనాలు ఉన్నాయి. వారికి ఉచితంగా నివాస సదుపాయం, భోజనం ఇవ్వబడుతున్నాయి. వారికివున్న అభిరుచిని, సామర్థ్యాన్నిబట్టి మెట్రిక్ పరీక్ష లేదా వృత్తి కార్యకలాపాలలో క్రమ పద్ధతిలో శిక్షణ గరపడం జరుగుతున్నది. దర్జీపని, చాపల అల్లికం, గాజు యాంప్యూళ్లు, గాజుల తయారీ, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమవంటి శిక్షణ—ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయి.

2. సేవా సదనాలు (5) :

ఈ సేవా సదనాలు, స్త్రీ సదనాలమాదిరిగానే వుంటాయి. అయితే నివాసులను చేర్చుకునే విధానంలో మాత్రం తేడా ఉంటుంది. కష్టపడేయబడిన స్త్రీలు, వితంతువులు, అనాథులు, దిక్కులేనివారు—ఇలాంటి ఆడవారి కేసులను శాఖ సిబ్బంది పూర్తిగా దర్యాప్తు చేసిన తరువాత చేర్చుకోవడం జరుగుతున్నది. రాష్ట్రంలోవున్న 5 సదనాలలో 750 మందిని చేర్చుకుంటారు. ఈ 750 మందిలో 200 మంది పిల్లలు ఉంటారు. పునరావాసానికై గుడిమల్ల తయారీ, జరీపని, కార్పెంటర్ పని, తోటపనివంటి వాటిలో శిక్షణ—ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయి.

3. (ఏ) వృత్తి శిక్షణ కేంద్రాలు(7)

ఈ కేంద్రాలు, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెంది ఉండి, ఉన్నత విద్య నభ్యసించలేని లేదా ఉద్యోగానికి అవసరమైన సాంకేతిక అర్హతలు పొందలేని యువతులకోసం సచివాలయం కోర్సులలో శిక్షణకు గాను ఏర్పాటు చేయబడ్డాయి. ఎస్.ఎస్.సి., హెచ్.ఎస్.సి., లేదా 10 వ తరగతివంటి కనీసార్హత విద్యార్హతలు ఉన్న ఆడపిల్లలను ఇందులో చేర్చుకుని, టైపు రైటింగు, షార్ట్‌హాండ్ అకౌంటెన్సీ బ్యాంకింగు వంటి వాటిలో శిక్షణ యిచ్చి ప్రభుత్వ సాంకేతిక పరీక్షలకు హాజరు పరచటం జరుగుతున్నది. శిక్షణపొందే ప్రతి ఒక్కరికి భోజన ఖర్చు నెలకు రూ. 50 —లు. హిందీయ దర్జీపని కేంద్రాలు, స్టెలరింగు కేంద్రాలు కూడ ఏర్పాటు చేయబడ్డాయి.

పృద్ధులైన మహిళలకు పదవం ఒకటి చిత్తూరులో ప్రారంభించటం జరిగింది. ఈ కేంద్రంలో వుండే వారికి ప్రభుత్వ ఖర్చు మీద ఆహారంతోసహా ఉచితంగా వసతి సౌకర్యం కల్పించబడుతుంది. ఇందులో 50 మంది ఉండడానికి మంజూరుంది.

ఆర్థికదుస్థితిలోవున్న స్త్రీలకు దర్జీపనిలో శిక్షణ కలుగజేయడంకోసం ప్రత్యేక తెలంగాణా అభివృద్ధి నిధులతో ఉపాధిని కల్పించే పథకం 1970 లో ప్రారంభించబడింది. తెలంగాణాప్రాంతంలో అట్టి కేంద్రాలు 8 ఉన్నాయి. బాలల సదనంలో వున్నవారిలో ఉన్నత విద్యనట్లు ఆసక్తి చూపే విద్యార్థినులను ఎంపికచేసి, హైదరాబాదులోను, తిరుపతిలోను, తణుకులోను వున్న మహిళా కళాశాల సదనాలలోను చేర్చుకోవడం జరిగింది. ప్రతి సదనంలోను 30 మంది వుండవచ్చును. వీరు అయిదేళ్లగాని, 22 సంవత్సరాలు వచ్చే అంతవరకు ఏది ముందైతే అంతవరకు ఈ స్త్రీలు ఈ కేంద్రాలలో వుండవచ్చును. వారికి కావలసిన ఆహారం, పడకలు, పుస్తకాలకయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది.

పట్టణ ప్రాంతాలలో ఉద్యోగం చేస్తున్న మహిళలు ఎక్కువమంది వసతి, భద్రతకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొనటానికి హైదరాబాదు, విశాఖపట్టంలలో ఉద్యోగినులకు రెండు హాస్టళ్లను నెలకొల్పటంజరిగింది.

రక్షణ గృహాలు:—1956 వ్యభిచార నిర్మూలన చట్టంక్రింద పోలీసుల వ్యభిచార గృహాలపై దాడులు జరిపి విచారణ నిమిత్తం కేసులను న్యాయస్థానాలకు పంపుతున్నారు. రిమాండులో వుంచవలసిందిగా ఉత్తరువు చేయబడిన స్త్రీలను తగు వారెంట్లతోటి పోలీసులు ఈ రక్షణ గృహాలకు తీసుకు వస్తారు. వారికి తిండి, బట్ట ఆశ్రయం, వైద్య సహాయం సమకూర్చబడుతున్నాయి. వీరికి దర్జీపనిలోను ఎంబ్రాయిడరీ పనులలోనూ శిక్షణ కూడా ఇవ్వబడుతూ వున్నది. 1974—75 లో ఇలాంటి సదనాలు రెండు, ఒకటి హైదరాబాదులోనూ, మరొకటి విజయవాడలోను ప్రారంభించబడ్డాయి. శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ స్త్రీల సాంకేతిక శిక్షణ సంస్థ ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబడింది.

నెల్లూరులో స్త్రీల సాంకేతిక శిక్షణ సంస్థను కొత్తగా ప్రారంభించాలని సంకల్పించబడింది.

పనిచేసే తల్లుల పిల్లలకు, ముఖ్యంగా వ్యవస్థీకృతంకాని కార్మికరంగంలో పనిచేసే వారి పిల్లలకుతల్లి తండ్రులు పనిలో ఉన్నప్పుడు సంరక్షణ శ్రద్ధ అవసరమవుతుంది. ఈ అవసరాన్ని తీర్చేందుకు శిశు సంరక్షణకేంద్రాలు ప్రారంభించబడ్డాయి. బాల విహారాలు 18 సంవత్సరాలలోపు పిల్లలకు మనోల్లాసకేంద్రాలుగా ఉపకరిస్తాయి. 6 సంవత్సరాలలోపు పిల్లలకోసం బాలవాడిలు నడుపబడుతున్నాయి. బాల సదనాలు అనాథలైన, దిక్కులేని, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకోసం ఏర్పాటు చేయబడిన సంస్థలు.

1978—79 సంవత్సరంలో అంతర్జాతీయ బాలల సంవత్సరానికి సంబంధించి ప్రతి జిల్లాకు 3 వంతున 66 బాలవాడిలు మంజూరు చేయబడ్డాయి.

కర్నూలు జిల్లాలో వెనుకబడిన వర్గాలకు హాస్టళ్ళు

కర్నూలు, మార్చి 6:

కర్నూలు జిల్లాలోని పెద్దతుంబళం, నగటూరు దేవరకొండ, కోలిమిగుండ్లలో కొత్తగా వెనుకబడిన వర్గాల హాస్టళ్లను ఆరంభించటానికి ప్రణాళికలు సిద్ధం చేయబడినాయని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ సుబ్బయ్య ఇక్కడ తెలిపారు. వీటితో పాటు రేవనూరు, వెలుగోడులలో కొత్తగా షెడ్యూల్డ్‌కులాల బాలుర హాస్టల్లు మంజూరు అయినట్లు ఆయన చెప్పారు.

ఎలక్ట్రిక్ వైరింగ్, విద్యుత్ మోటారు రివైండింగ్, రేడియో, ట్రాన్సిస్టర్ మెకానిజం, వెల్డింగ్‌లలో షెడ్యూల్డ్ కులాల యువజనులకు శిక్షణ కార్యక్రమం ఆరంభించటానికి ప్రతిపాదనలు చేయబడినాయని ఆయన అన్నారు.

జిల్లాలోని 70 షెడ్యూల్డ్‌కులాల హాస్టళ్లకు పరికరాలను కొనుగోలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం సుమారు 3 లక్షల 56 వేల రూపాయలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు.

మాస్కో, మార్చి 6: శుక్రవారం నాటి నుంచి భారతదేశంలో మొదలయ్యే రష్యా ప్రధానమంత్రి శ్రీ అలెక్సీకోసిగిన్ అధికార పర్యటనకు కావలసిన సన్నాహాలు సంపిద్ధం చేయటానికి భారత రాయబారి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఇక్కడనుండి ఢిల్లీకి బయలుదేరారు.

మంత్రాలయం: సభా సంఘ నియామకానికి హర్షం

హైదరాబాదు, మార్చి 5 :

ఈరన్న వ్యవహారాన్ని రాజకీయపర్యవసానాలు, కొందరు వ్యక్తులు రాజకీయంగా వాడుకోవడానికి చూస్తున్నారని, ముఖ్యమంత్రి ఈ విషయంలో శాసనసభా సభ్యుల సంఘాన్ని నియమించడం యుక్తంగా వున్నదని, వారు తమకు తగు న్యాయం చేయగలరని ఆశిస్తున్నామని శ్రీ విఠ్ఠయ్య మరో 31 మంది హరిజన ఎం.ఎల్.ఏ. లు, ఎం.ఎల్.సి.లు ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో శ్రీ ఈరన్న, శ్రీ నారాయణ కూడా ఉన్నారు.

కండక్టరు, ఈరన్న సంఘర్షణ గురించి సాధ్యమైనంత త్వరలో సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం తమకు తృప్తి కలిగించిందనీ, హరిజనులకు, బలహీనవర్గాల వారికి న్యాయం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెల్పుతున్నామని వారు తమ ప్రకటనలో తెలియచేశారు. హరిజనులకు, బలహీన వర్గాల వారికి ఇబ్బంది కలిగిస్తే ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుందని ఆశిస్తు వారు వెల్లడించారు.

యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 5:

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ యాదగిరి గుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భాన ధార్మికం, సంగీత, సాహిత్య సభలకు సోమవారం ప్రారంభోత్సవం చేస్తూ, దేవస్థానాలు ధర్మ ప్రచారానికీ, భక్తిబోధకు, దివ్యసాహిత్య సౌందర్యఆస్వాదనకు నిలయాలు కావాలన్నారు.

చిరకాలంలో యాదగిరిగుట్ట పవిత్ర క్షేత్రములో ఇటి సభలు జరుపుకున్నందుకు అభినందిస్తూ పూర్వం రాజులు విద్వాంసులను, కళలను ప్రోత్సహించేవారని, శతాబ్దం వారికి ప్రజలు, దేవస్థానాలు ఆలంబనం కావాలన్నారు. లౌకికరాజ్యంలో ప్రభుత్వం తన కంటగా తాను మత ప్రచారానికి పూనుకోక పోయినా ఆయా దివ్య మందిరాల ద్వారా ప్రజలను ఉత్తమస్థాయికి తీసుకుపోగలదానికి కృషి జరుగాలన్నారు.

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ దేవస్థానాల ఆదాయం వృద్ధి అయినదనీ ధార్మికకార్యకలాపాలు, సాహిత్య గోష్ఠులు పెరగాలన్నారు. కళాప్రవూర్ణ శ్రీ వేదుల సూర్యనారాయణ శర్మ రచించిన లక్ష్మీ సహస్ర నామ కావ్య ద్వితీయ ప్రచారణను ఆవిష్కరించారు. శ్రీ కె. పురుషోత్తమ రెడ్డి స్వాగత మిచ్చారు. డా. బి. రామరాజా యాదగిరి క్షేత్ర మహాత్మ్యమనీ, భక్తుల లక్షణాల గూర్చి ప్రసంగించారు. దేవస్థానం కార్యనిర్వాహక అధికారి శ్రీ కె. శేషారావు దేవాదాయ మంత్రికి, సభాధ్యక్షులకు పట్టు శాలువ లిచ్చి సత్కరించారు. సాహిత్య సభకు ఆస్థాన విద్వాంసులు శ్రీ గోవర్ధన లక్ష్మీనరసింహాచార్యుల ఆధ్యక్షత వహించారు. డా. దివాకర్ల వెంకటావధాని ప్రసంగించారు. దేవాదాయమంత్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామిని అర్చించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవాలయ మర్యాదలతో అర్చకులు వారికి స్వాగతమిచ్చి ఆశీర్వచనం చేశారు.

రాడికల్ విద్యార్థుల సభ

అనంతపురం, మార్చి 6:

అనంతపురంలో రాడికల్ విద్యార్థుల మహా సభ జరుగగా దాదాపు 4, 5 వేల మంది విద్యార్థులు, అన్ని జిల్లాల నుండి వచ్చారు. బహిరంగసభను శ్రీ కె. వి. రమణారెడ్డి ప్రారంభించి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 30 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం విద్యకు గాను 3 శాతం మాత్రం ఖర్చుచేసిందన్నారు. రాజ్యాంగ చట్టం ప్రకారము 14 ఏళ్లలో అందరిని అక్షరాస్యులు చేస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదనిరి. యిప్పటి విద్యా సాధనాన్ని, కాంగ్రెసు, జనతా, కమ్యూనిస్టు పార్టీలను విమర్శించారు. బలహీన వర్గాల వారికి విద్య అందుబాటులో లేదని రాష్ట్రం అంతటా కలసిన 4 గురు మాత్రమే ఐ.పి.ఎస్. అధికారులుగా ఉన్నారని ఆయన చెప్పారు. సంస్కరణల పేరు మీద సంకుచిత భావాలు, అంతరాలు పుష్టిస్తున్నారని అన్నారాయన. ఇప్పుడు విద్యార్థులందరునకలసి పోరాడితేనే, మనందరి వారికి సరైన విద్య అబ్బుతుందనిచెప్పారు. సభకు అధ్యక్షత వహించిన రాజకుమార్ రాజకీయ నాయకులు విద్యార్థుల ఐక్యతను చెడగొట్టుతున్నారని, కుల మత ప్రాంతీయ సంకుచిత భావాలతో నిలదీస్తున్నారని ఆరోపించారు. (స్వ. వి.)

మద్యపానని షేధం ప్రాముఖ్యత ప్రచారానికి కమిటీల ఏర్పాటు

హైదరాబాదు, మార్చి 6

అట్టడుగువర్గాల ప్రబల అభివృద్ధికై మద్యపాన నిషేధం విలువలు, ప్రాముఖ్యత, అవసరతను ప్రచారంచేయటానికి హింసా కాండ నుంచి ప్రజాబద్ధుణ్ణి తప్పించటానికి జిల్లా సమితి, గ్రామాలవారీగా సమితులను ఏర్పాటు చేయటానికి ఆంధ్రప్రదేశ్ సంయుక్త చార్ సమితి తలపెట్టింది.

ఈ సందర్భంగా సమితి కార్యక్రమాలలో ప్రజలు—ప్రభుత్వం సహకరించాలని సిందిగా ఒక పత్రికా ప్రకటనలో ప్రధాన కార్యదర్శి శ్రీ సేక్ సాహెబ్ కోరారు.

అనంతపురంలో ఆర్. ఎస్. యు. మహాసభలు

హైదరాబాదు, మార్చి 6

ఆంధ్రప్రదేశ్ రాడికల్ విద్యార్థి సంఘ మహాదేవ రాష్ట్ర మహాసభలు ఇటీవల అనంతపురంలో జరిగాయి. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన రెండువేలమంది ప్రతినిధులు కాక, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల నుంచి కూడా రిపోర్టు ప్రతినిధులు ఈ సభలకు హాజరయ్యారు.

మొదటి రోజు ఉదయం జరిగిన ప్రతినిధుల సమావేశానికి ఆర్. ఎస్. యు. రాష్ట్ర అధ్యక్షులు శ్

సికిందరాబాదు సేవన్‌లో సూపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు రూ. 1.3 లక్షల ఖర్చుతో నిర్మించిన బుకింగ్—కమ్—రిజర్వేషన్ ఆఫీసుకు రోడ్డు భవనాల మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ టి. ఎం. థామస్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు.

శాసనసభలో గలాభా

(7వ పేజీ తరువాయి)

ఆయన వివరించారు.

న్యాయాధికారి తీసుకున్న చర్యలను గురించి శాసనసభ గానీ, లేదా ప్రభుత్వం గానీ లేదా ప్రభుత్వం గానీ పరిశీలించే నీలు లేదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. వెట్టిచాకిరి నిరోధక చట్టంలోని 21వ సెక్షన్ కింద వారంట్లు జారీ చేసే అధికారాలు చేయించే అధికారాలు ఫస్ట్‌క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేటుకు కలవని ఆయన చెప్పారు.

ఇల్లు సోదాకు సంబంధించిన సెక్షన్ వారంటులో పేర్కొనవలసిన అవసరం లేదని కూడా అడ్వకేట్ జనరల్ వాదించారు. ఆ సెక్షన్ పేర్కొన్నంతమాత్రాన, చట్టం చెల్లుబాటు కాదనడం సరికాదని ఆయన తెల్పారు. జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటుగా కొత్తగూడెం సబ్‌కలెక్టరు చేలాయించిన అధికారాల్లో న్యాయవిరుద్ధమేమీ లేదు. ఆ అధికారి వారంట్ తమకు అవసరమని ఆయన అన్నారు. ఆ అధికారిపై వారంటులన్ని సరియైనవేనని అనుకున్నప్పటికీ, ప్రభుత్వం గానీ, శాసనసభ గానీ ఆయనపై చర్య తీసుకునే నీలు లేదని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తీర్పులను ఆయన ఉదాహరించారు. వెట్టి చాకిరి నిరోధం చట్టంలోని 93 (1) సి. ప్రకారం కార్యులు తీసుకోవచ్చని ఆ అధికారి సంతృప్తి పడింది అట్లు చేసే అధికారం వుందని అడ్వకేట్ జనరల్ అన్నారు. ఈ దశలో ఆ అధికారిని సస్పెండ్ చేయడం లేదా బదిలీ చేయడం న్యాయపాలన వ్యవస్థతో సంపూర్ణతకు దిగినట్లు కాగలదని ఆయన తెల్పారు.

అయితే ఈ కేసు విచారణను మరో కోర్టుకు బదిలీ చేయించుకుంటే, ఆ అధికారిని అక్కడ నుండి బదిలీచేసే అధికారం ప్రభుత్వానికి లభించగలదని ఒక ప్రశ్నకు శ్రీ రామచంద్రారెడ్డి బదులు చెప్పారు.

అనంతరం ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి జోక్యం చేసుకుని, అడ్వకేట్ జనరల్ వెలిబుచ్చిన అభిప్రాయాల దృష్ట్యా శ్రీ వెంకటస్వామి కేసు విచారణను మరో కోర్టుకు బదిలీ చేయవలసిందిగా దరఖాస్తు పెడితేనిక్కువలేకుండా వ్యవహారం పరిష్కారం కాగలదన్నారు. కేసు బదిలీ గంట వ్యవధిలో పొందవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి సలహాను ప్రతిపక్షాలు పెడచెవిని పెట్టారు. తక్షణం సబ్‌కలెక్టర్ బదిలీ జరగాలని అంతవరకు సభా కార్యక్రమం కొనసాగనివ్వమని, ప్రతిపక్షాల నాయకులు వాదించారు.

అంతకుముందు మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడుతూ సభాపతి కార్యాలయంలో పరిష్కారం మార్గం కనుగొన్నారా? అడ్వకేటు జనరల్ ఏమి చెబుతారో అని ప్రశ్నించారు

ఆయన (అడ్వకేట్ జనరల్) ఏమి చెప్పనున్నారో తమకు తెలియదని సభాపతి శ్రీ కొండయ్య చౌదరి అన్నారు

జనతా సభ్యుడు శ్రీ ఎం. వెంకటయ్య నాయుడు ఒక ధర్మసందేహాన్ని లేవనెత్తుతూ ఉదయం 9.30 గంటలకు వాయిదా వేసిన సభ 10—10 నిముషాలకు తిరిగి సమావేశమయిందనీ, కావున ఆలస్యంగా సభను సమావేశపరచడంలోని ఆచిపుత్యాన్ని ప్రశ్నించారు సభా కార్యక్రమంలోని 327వ నిబంధన కింద ఈ సమావేశం చట్ట విరుద్ధమని పార్లమెంటరీ సంప్రదాయటనికి విరుద్ధమని శ్రీ వెంకయ్యనాయుడు వాదించారు

ధర్మసందేహాన్ని సభాపతి త్రోసిపేశారు

శ్రీ సుందరయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి న్యాయవ్యవస్థకు సంఘర్షణ వచ్చిందనే నిర్ణయానికి వచ్చి, అడ్వకేట్ జనరల్‌ను రంగంలోకి తీసుకురావడం అనవసరమనీ అన్నారు. ఈ ఉదంతం సభ్యుల ఆత్మగౌరవానికి సంబంధించినదనీ, ఆ అధికారి కొత్తగూడెంలో వున్నంత కాలం ప్రతిపక్షాల సభలో వుండడం అనవసరమనీ ఆయన చెప్పారు. ప్రతిపక్ష సభ్యులను జైలులో పెట్టి సభ జరుపుకోవలసిందనీ ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి జోక్యం చేసుకుని, జైలుకు పోతామనడం ప్రజాస్వామ్య పద్ధతి కాదనీ, ఆ అధికారిని బదిలీ చేసే విషయం తమకు, తమ పార్టీకి ఎటువంటి అభ్యంతరం లేదనీ, న్యాయరాష్ట్ర విరోధంగా చేయాలన్నదే తమ కోరిక అని ముఖ్యమంత్రి వివరించారు. అందరూ అడ్వకేటు జనరల్ వద్ద తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చనీ, తర్వాత సభాపతి పలుకుబడిని ఉపయోగించి, పరిష్కారం కూడా సూచించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. 'అడ్వకేట్ జనరల్ ఈ సభలో భాగం. సభలో జరిగిన చర్చల దృష్ట్యా, ఆయన అభిప్రాయాలు తెలుసుకోడానికి అవకాశం యివ్వాలి" అని డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

అడ్వకేట్ జనరల్ సభకు వచ్చినందుకు తమకు ఎటి అభ్యంతరం లేదని, ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న అన్నారు.

ఈ తరుణంలో జనతా సభ్యుడు శ్రీ వెంకయ్యనాయుడు తమ స్థానం నుండి ముందుకు వెళ్లి కేకలు వేయడం ప్రారంభించగా, ప్రతిపక్ష సభ్యులు ఆయనను నివారించారు.

ఆ ప్రవర్తన క్రమం కాదని సభాపతి అన్నారు.

శ్రీ లచ్చన్న ప్రసంగిస్తుండగా, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ పద్మాజాభరాజు, గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ రంగారావు ఆయనకు అడ్డుపడ్డారు. గందరగోళంలో వారు నినాదాలు చేశారు. సోదా వారంట్ జారీ చేసినందుకు ఎవరికీ అభ్యంతరం లేదని, సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ (సబ్‌కలెక్టర్) ఆ సభ్యుల అవమానపరచే దోరణితో, అధికార దుర్వినియోగం చేశారనీ శ్రీ లచ్చన్న ఆరోపించారు.

సభాపతి పర్యవేక్షణలో సోదా జరిగినా తమకు అభ్యంతరం లేదని శ్రీ లచ్చన్న అన్నప్పుడు, కొందరు అధికార పక్ష సభ్యులు ఆగ్రహావేశాలతో అభ్యంతరం తెల్పారు.

గిరిజనుల హక్కులను జనతాపార్టీ వారు కాలరాస్తున్నారనీ శ్రీ శ్యామలరావు (ఇం.కా) అన్నప్పుడు జనతా సభ్యులు తీవ్ర ఆక్షేపణ తెల్పారు.

మంత్రి సమక్షంలోనే హరిజన ఎం. ఎల్. ఎ.కు అవమానం జరిగిందనీ, బలహీన వర్గాలను ఎవరు కాలరాస్తున్నారో లోకానికి తెలుసునని శ్రీ లచ్చన్న అన్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మాట్లాడుతూ వెట్టి చాకిరీ పోవాలన్నదే తమపార్టీ లక్ష్యమనీ, ఇటువంటి చర్యలకు శాసన సభ్యుడు దిగివచ్చటికీ, రక్షించే ప్రయత్నం చేయరాదనీ, అడ్వకేట్ జనరల్‌కు అవకాశం యిచ్చి చర్చ జరుగనివ్వాలని అన్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూ) మాట్లాడుతూ సహనం ప్రదర్శించకపోతే కార్యక్రమాలు సాగవనీ, అడ్వకేట్ జనరల్ అభిప్రాయాన్ని తెలుసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. అయితే సావటన్యమైన బదిలీ విషయంలో అడ్వకేట్ జనరల్‌ను పిలిచి అభిప్రాయం అడగడం అప్రస్తుతమనీ, అడ్వకేట్ జనరల్ గౌరవం తగ్గించినట్లు అవుతుందనీ శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

అధికారిని బదిలీచేసే అధికారం ప్రభుత్వానికి వుందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రాజకీయ నిర్ణయం తీసుకోవాలని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

సభాపతి—అందరి కోరికప్రకారమే అడ్వకేట్ జనరల్‌ను రప్పించాను.

శ్రీ లచ్చన్న—వెట్టి చాకిరిని ఎవరూ ఆమోదించరు. సోదాకు అభ్యంతరంలేదు.

శ్రీ జైపాల్‌రెడ్డి (జనత) మాట్లాడుతూ సోదా వారంటు రద్దు చేయవలసిందిగా సభ్యులు విప్పుడూ కోరలేదని, సబ్ కలెక్టర్‌పై చర్య తీసుకోవాలని తాము కోరుతున్నామని అన్నారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (కాం) చట్టంలోని సెక్షన్‌లు పరిగా పేర్కొనలేదని, శ్రీ వెంకటస్వామి ఇంటిని, వేరే ప్రాంతం సబ్ ఇన్‌స్పెక్టర్‌చే సోదా చేయించడంలోని అవుచిత్యమేమిటని ప్రశ్నించారు. ఇది అక్రమ కేసు బనాయించిన కేసు అని తెలిసికూడా ఏమీ చేయజాలమా? శాసన సభ్యుల హక్కుల కోసం పోరాడి రాలుతామని ఆగ్రహావేశాలతో అన్నారు.

శ్రీ భాట్టంకు శ్రీ శ్యామలరావు సమాధానం యివ్వబోగా ప్రతిపక్ష సభ్యులుత్రీవంగా గర్జించారు. శ్రీ భాట్టం తమ స్థానంలో కూర్చొనైన నిలాబడి, తమ ప్రశ్నలకు సమాధానం యిచ్చే హక్కు శ్రీ శ్యామలరావుకు లేదని నినదించారు.

శ్రీ జి. రామచంద్రరాజు (ఇం. కా.) ఉద్రేకపూరితంగా మాట్లాడుతూ, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం ఎం. ఎల్. ఎ. లు, ఎం.ఎల్. సి. లు, ఎం. పి. లకు వర్తించదా అని అడిగారు. గిరిజనులను కొడుతుంటే తక్షణ చర్యలు తీసుకోనవసరం లేదా అని ఆయన అడిగారు.

1973 లో ప్రత్యేకాంధ్ర ఉద్యమం సమయంలో కడపలో ఉన్న ముఖ్యమంత్రి సభపై కాల్పులకు ఉత్కర్షం చేసిన ఆర్.డి.వోను బదిలీ చేసినప్పుడు, ఇప్పుడు కొత్తగూడెం సబ్ కలెక్టర్‌ను బదిలీ చేయడానికి అభ్యంతరం ఏమిటని శ్రీ వెంకయ్యనాయుడు ప్రశ్నించారు.

అనేకమంది అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వివాదం కొనసాగడంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. కేకలు, అరుపులతో, బల్లలు గుద్దడంతో సభ ప్రతిధ్వనించి సోయింది.

ఆ దశలో శాసనసభ వ్యవహారాలు,అబ్కారీ మంత్రి శ్రీ పి. గంగారెడ్డి ఈ వ్యవహారం దర్యాప్తుగాంచి, ఇతర కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానం ప్రతిపాదించగా, ప్రతిపక్ష సభ్యులు బల్లగుద్దుతున్న సభ తీర్మానాన్ని ఆమోదించింది.

తర్వాత కార్యక్రమాన్ని సభాపతి టూకీగా ముగించి, సభను రేపటికి వాయిదా వేశారు.

ఖాదీ మండలి అధికార్లపై నివేదిక: ప్రభుత్వ పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6:

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి మండలి అధ్యక్షులు, తదితర అధికారులు చేసిన అవక తవకలను గురించి నివేదిక ప్రభుత్వపరిశీలనలో ఉన్నదని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వరకాల శేషావతారం తెలిపారు.

శాసనసభలో మంగళవారంనాడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు కె. సత్యనారాయణ, ఎం. సోంకార్‌లు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, పైవారిపై వచ్చిన ఆరోపణలను విచారించే నిమిత్తం ఒక విచారణాధికారిని నియమించడం జరిగిందనీ, ఆ అధికారి ఫిబ్రవరి 23 న నివేదికను సమర్పించారని మంత్రి చెప్పారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి మండలి అధ్యక్షులు, తదితర అధికారులు చేసిన అవక తవకలను గూర్చి 1978జనవరిలో పార్లమెంట్ సభ్యుడు శ్రీ వి. తులసీరామ్ ఒక విజ్ఞాపన పత్రాన్ని ప్రభుత్వానికి పంపినట్లు మంత్రి చెప్పారు.

విజయనగరం, కాకినాడలోని ప్రాంతీయ అధికారులు అవక తవకలకు పాల్పడినందుకు సస్పెండ్ చేయబడ్డారనీ, విచారణ పెండింగ్‌లో ఉండగా, వారిని తిరిగి ఉద్యోగంలో చేర్చుకొన్నారని శ్రీ తులసీరాం తమ వినతిపత్రంలో పేర్కొనట్లు మంత్రి చెప్పారు.

హైకోర్టు మాజీ అధ్యక్షుడు శ్రీ బి. శ్రీరాములుపైగల ఆరోపణలకు సహ సంఘం విచారించి, ఎన్నో అవక తవకలను కనుగొన్నారనీ, అందువల్ల ఆయన్ను హైకోర్టు అధ్యక్ష పదవి నుండి తొలగించడం జరిగిందనీ, అయినప్పటికీ పూర్వపు ప్రభుత్వం ఆయన్ను ఖాదీ మండలి అధ్యక్షునిగా నియమించిందని వినతి పత్రంలోని పేర్కొనడం జరిగింది.

అనేక ఇతర విషయాలతో బాటు, నియామకాలు పాటించవలసిన మామూలు కార్య విధానాన్ని పాటించకుండా 'ఖాదీ—ఎన్—కాప్ట్ ఎంపోరియం'కు సంబంధించిన నియామకాన్ని న్యాయ సంబంధమైన లాంచనాలు అసంపూర్తిగా ఉన్నాయని మినహాయింపు రద్దు వంటివి విజ్ఞాపనపత్రంలో ఉన్నట్లు మంత్రి తెలిపారు.

కొత్తపేట డాక్టర్ మృతిపై ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6

కొత్తపేటలోని డా. జార్జి, అతని భార్యా, కుమారుని ఎముకలను కొత్తపేట కాలువ చివరి భాగంలో కనుగొన్నట్లు ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి మంగళవారం శాసనసభలో తెలియజేశారు.

శ్రీ ఎం. వెంకయ్య సాయుడు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, క్రయిమ్ బ్రాంచి అధికారులు తీవ్రంగా గాలించి, కొత్తపేట కాలువలో మునిగిపోయిన డా. జార్జి ప్రయాణించిన కారును గత డిసెంబర్ 31 న తేదీన కనుగొని, ఈ ఏడాది జనవరి 1 న తేదీన దానిని బయటకు తీశారనీ, శవాలనుండి తొలగించిన నగలను కూడా స్వాధీనపరచుకున్నాని చెప్పారు.

తూర్పు గోదావరి జిల్లా కాకినాడనుండి కొత్తపేటకు ప్రయాణిస్తుండగా ఆయన కారుతో సహా మాయమైన విషయం వాస్తవమని ముఖ్యమంత్రి అన్నారు.

కొత్తపేట సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. కె. ఎస్. చౌదరి ఫిర్యాదు చేయగా, దానిపై కొత్తపేటలోని పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ 'కనిపించడం లేదు' అన్న కేసును నమోదు చేశారనీ, అధికార పరిధి కారణంగా ఆ కేసును 3 ఏ చపువన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆ విషయాన్ని గూర్చి వెంటనే ఇరుగు పొరుగున ఉన్న అన్ని పోలీసు స్టేషన్లకు, పోలీసు సూపరింటెండెంట్లకు రేడియో వర్తమానం పంపారనీ, ఫొటోలతో బాటు ఆ వార్తను వార్తా పత్రికల్లో కూడా ప్రచురించారని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

దరిమిలా, ఆ కేసును సి.బి.డి. క్రయిమ్ బ్రాంచికి అప్పగించారనీ, 1978 అక్టోబర్ నెల జీతం తీసుకొని డా. జార్జి తన భార్య, కుమారునితో కలసి తమ ఫియట్ కారులో 1978 నవంబర్ 1 ఏ తేదీన కొత్తపేటకు బయలు దేరినట్లు దర్యాప్తులో తెలిసిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు

15 జిల్లాలలో అదనపు పోలీస్ సూపరింటెండెంట్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5

రాష్ట్రంలోని 15 జిల్లాలలో అదనపు పోలీస్ సూపరింటెండెంట్లను నియమించినట్లు ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి తెలిపారు.

శ్రీ ఎ. శంకరరెడ్డి మంగళవారం శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు శ్రీ చెన్నారెడ్డి జవాబిస్తూ, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి,కృష్ణా(బందర్),గుంటూరు, కడప, అనంతపురం, కర్నూలు రంగారెడ్డి జిల్లా, నిజామాబాదు, మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో అదనపు పోలీసు సూపరింటెండెంట్లను నియమించినట్లు పేర్కొన్నారు.

పోలీస్ సూపరింటెండెంట్లు, అదనపు పోలీస్ సూపరింటెండెంట్లు అధికారాలను విభజించినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

పాల్వంచలో పూర్తి బంద్

హైదరాబాద్, మార్చి 6:

కొత్తగూడెం మార్చి 6: విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది కోర్కెల సాధనకై ఇక్కడ ఈనెల ఒకటవ తేదీనుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న శ్రీ కె. సుబ్బారావుపట్ల సానుభూతిగా పాల్వంచ ధర్మల్ టవున్‌లో సోమవారంనాడు పూర్తి బంద్ పాటించటం జరిగింది.

శ్రీ కె. సుబ్బారావు నిరాహారదీక్షకు మద్దత్తుగా రిలే నిరాహారదీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.

ఇడి అమీన్ విజ్ఞప్తి

నైరోబి, మార్చి 6: ఉగాండా నాయకుడు శ్రీ ఇడి అమీన్ బదు పొరుగు ఆఫ్రికన్ దేశాలకు పంపిన సందేశంలో టాంజానియా అధ్యక్షులు జూలియస్ న్యెరెరిని ఒ. వి. యు. వారి మధ్యవర్తిత్వ ప్రతుత్వాలకు అంగీకారం తెలిపేట్టు వత్తిడి తేవలసిందిగా కోరారు. ఇడిఅమీన్ కుటుంబంతో సహా ఉగాండా ఎదలి పారిపోయాడన్న వార్తలు నిరాధారమని ఈ సందేశం నిరూపిస్తున్నది.

కాకినాడ ఎరువుల ఫాక్టరీ: ఒప్పందం ఖరారు కానిస్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 6

కాకినాడ వద్ద ఎరువుల కర్మాగారం స్థాపనకు సంబంధించి ప్రమోటర్లు ఒప్పందం షరతులు, నిబంధనలు ఖరారు చేయడంలో షావాలెస్ కంపెనీ విఫలమైనందున పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు తదితర పెట్టుబడి సహాయ సంస్థల వద్ద నుంచి ద్రవ్య సహాయం పొందలేకపోయింది. ద్రవ్య సంబంధమయిన ఏర్పాట్లు పూర్తి గావించలేక, పోయింది.

పెట్రోలియం — రసాయనాల మంత్రి శ్రీ బహుగుణ రాజ్యసభలో ప్రశ్నల సమయంలో శ్రీ బి. సత్యనారాయణరెడ్డికి సమాధానమిస్తూ కాకినాడ వద్ద నెలకొల్పే నాగార్జున ఎరువుల కర్మాగారం మిశ్రమ రంగంలో ఏర్పాటు కాగలదు గనుక రాష్ట్ర ప్రభుత్వము షావాలెస్ ఉభయులు ద్రవ్యం సమకూర్చవలసి వుందనీ సూచించారు. షావాలెస్‌కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ 1974 లోనే ఇవ్వబడిందనీ మంత్రి చెప్పారు. 1978 లో ప్రాజెక్టు అమలుకు అనుమతి నీచ్చినట్లు వెల్లడించారు. ఎరువుల సంపత్తిపై పూర్తి అధికారం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించిన మాట నిజమేనా? అనీ శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రశ్నించారు. షావాలెస్ కంపెనీ మొదట్లో పారిశ్రామిక అభివృద్ధి బాంకు నుంచి ధన సహాయం స్వీకరించి అందజేస్తామని హామీ ఇచ్చిందన్నారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ చమురు, ఇంధన వాయువు సంఘం ఆంధ్ర, కోస్తా వెంట చమురు అన్వేషణకు పథకాలు సిద్ధం చేసిందనీ, కృష్ణా, గోదావరి డెల్టా వద్ద తీర ప్రాంతాలు గురించిన సీస్మిక్ వివరాలు సేకరించగా లోతు నీటిలో హైడ్రో కార్బన్స్, సమృద్ధాయం కనుపించినవనీ శ్రీ బహుగుణ చెప్పారు. ఇక తోడివేత పనులు ప్రారంభం కావలసి వున్నవనీ వివరించారు. 1979—80 చివర భాగంలో ఈ కార్యక్రమం ఆమలు జరిపే యోచన కలదన్నారు.

రామగుండం ఎరువుల కర్మాగారం, జాతీయ ఉత్పత్తి ప్రారంభిస్తుందనీ తెలిపారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ఉత్పత్తి జరుగుతున్నదని చెప్పారు. ఏటా 495 వేల టన్నుల యూరియా ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉత్పత్తినీ రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సంస్థ సహకార సంఘాల ద్వారా సంపణి చేస్తుందని వెల్లడించారు.

బంగారం నిక్షేపాలు

ఉక్కు గనుల శాఖ సహాయమంత్రి శ్రీ కరియా ముందా బంగారం నిక్షేపాలు అన్వేషణ చాలా తక్కువ జరుగుతోందని తెలిపారు. వాటిలో రామగిరి వద్ద ఎస్వమానగిరి, ఆంధ్రప్రదేశ్‌లో మల్లప్పకొండ, చిగరకుంటలు కూడా వున్నాయన్నారు.

విశాఖ కర్మాగారం

విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం యంత్రాల అమర్పు ఇందుకవసరమయిన నిధులు, సాంకేతిక వివరాలు ఖరారు అయాక, పెట్టుబడి ఖర్చుపై నిర్ణయం తీసుకోగానే ప్రారంభం అవుతుందనీ తెలిపారు.

లోక్‌సభలో వ్యవసాయమంత్రి శ్రీ బర్నాల శ్రీ రాజగోపాలనాయుడుకు సమాధానమిస్తూ బదవ ప్రణాళిక కాలంలో రాయలసీమలో పెద్ద నీటిపనరుల పథకాలు ఏవీ చేపట్టలేదనీ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు పథకాలు కె. సి. కెనాల్ ఆధునికీకరణ, శ్రీశైలం కుడికాలువ గురించి పరిశీలించిందనీ, కేంద్ర జలశక్తి సంఘం కె. సి. కెనాల్‌పై తమ అభిప్రాయాలను ఇచ్చిందనీ, ప్రభుత్వం తమ ప్రతిపాదనలను సవరిస్తున్నదనీ చెప్పారు. శ్రీశైలం కుడి కాలువకు రు. 161 కోట్లు ఖర్చవుతుందనీ, ఇది జలశక్తి సంఘం పరిశీలనలో కలదనీ వివరించారు.

హైదరాబాదు, మార్చి 6: 1979 అక్టోబరు తరువాత ప్రాంతీయ కాలాలు తెరవేందుకు కొత్తగా 282 లైసెన్సులు ఇచ్చినట్లు అబ్కారీ శాఖ మంత్రి శాసనసభలో చెప్పారు.

ఈనెల 23 న ఆర్.టి.సి.కార్మికుల ఊరేగింపు

హైదరాబాద్, మార్చి 6:

ఈనెల 23వ తేదీన శాసనసభ వరకు ఆర్. టి. సి. కార్మికుల ఊరేగింపు జరుపనున్నట్లు ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. నేషనల్ మజ్దూర్ యూనియన్ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ఒక పత్రికా ప్రకటనలో యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ పి. రామ్‌మోహన్ రావు తెలిపారు.

రాజధాని వార్తలు

విశ్వశాంతి యువజన సంఘం కార్యవర్గం

చిన్నా బజారులోని పాతకబూతర్ ఖానా విశ్వ శాంతి యువజన సంఘం కార్యవర్గం ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు:— శ్రీ బి. అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు: శ్రీ పి. మహేశ్‌మూర్తి, శ్రీ పి. అమర్‌నాథ్, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎం. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి: శ్రీ పి. ప్రదీప్‌కుమార్, కోశాధికారి: శ్రీ జి. మోహనరావు, సలహాదారులు: శ్రీ పి. దత్తు, శ్రీ జి. వసంతరావు, శ్రీ పి. విద్యాసాగర్, వ్యవస్థాపక కార్యదర్శులు: శ్రీ ఎన్. ఇందిరా మోహన్, శ్రీ పి. రామారావు, సాంస్కృతిక కార్యదర్శి: శ్రీ జి. సుధాకర్, సభ్యులు: సర్వశ్రీ ఎం. శామ్‌రాజ, ఎం. వెంకట్ రాజ, ఎం. అమర్‌నాథ్.

భగత్‌సింగ్ యువజన సంఘం కార్యవర్గం

నరూర్‌నగర్‌లోని బాపునగర్ భగత్‌సింగ్ యువజన సంఘం సర్వసభ్య మండలి సమావేశం శ్రీ హరనాథబాబు అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారు నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు:

అధ్యక్షుడు: శ్రీ జి. ఎస్. నారాయణ, ఉపాధ్యక్షుడు— శ్రీ ఎ. వేణుబాబు, ప్రధాన కార్యదర్శి: శ్రీ పి. పురుషోత్తమరావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎ. జీవన్‌రాజ, వ్యవస్థాపక కార్యదర్శి: శ్రీ ఎం. రాములు, వ్యాయామశాల కార్యదర్శి: శ్రీ కె. రాములు, సాంస్కృతిక, క్రీడ విభాగం కార్యదర్శి: శ్రీ పి. కృష్ణ, కోశాధికారి: శ్రీ యు. యాదగిరి. మరో 8 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

ప్రభుత్వానికి ఉపాధ్యాయ పరిషత్తు అభినందనలు

కడప, మార్చి 6:

80 నెలలుగా యిబ్బందులకు గురయ్యిన ప్రొద్దుటూరు విజయ విద్యోదయ పాఠశాల ఉపాధ్యాయుల కష్టములను గుర్తించి, ప్రభుత్వం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో చేరుకునట్లు ఉత్తర్వు లిచ్చినందులకు అభినందిస్తూ కడపజిల్లా రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు తీర్మానించినది.

ఈ సందర్భంగానే గత 80 నెలల జీతాలను చెల్లించాలని, అవకతవకలు జరిపిన యాజమాన్యంపై తక్షణ చర్యలు తైకొనవలయునని కూడా కోరినట్లు రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్తు కడపజిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ జి. వీరారెడ్డి, కార్యదర్శి శ్రీ కె. రామాస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లంచగొండితనం నిర్మూలన: యువకులకు విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 6:

సమాజంలోని లంచగొండితనం నిర్మూలనలోను, బ్లాక్‌మార్కెటింగ్ నిరోధంలోను యువకులు ప్రముఖ పాత్ర వహించాలనీ, కార్మికులు ధరలు పెరగకుండా చూసేందుకు జనతా దుకాణాలను నిర్వహించాలనీ సహకార సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి చంద్రకాంత్ గిర్ సూచించారు.

'సేకరం క్లబ్' ఆధ్వర్యాన జరిగిన సభలో సహకార రంగంలో యువకుల పాత్రపై ఆమె మాట్లాడుతూ, దేశంలో మహిళా సూపర్‌బజార్ నిర్వహణ ప్రప్రథమంగా మన రాష్ట్రంలోనే అమలు జరిగిందన్నారు. సహకార రంగంలో ఆదాయకులు నష్టపోతున్నారన్నారు.

సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు శ్రీ జె. శర్మ అధ్యక్షత వహిస్తూ, సైన్స్, కామర్స్ రంగాల అభివృద్ధికి ఈ క్లబ్‌ను ఉద్దేశించినా, ఇప్పుడు సాంస్కృతికాది వివిధ రంగాలలోను యీ క్లబ్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రంగాల అభివృద్ధికి, సభ్యుల అభివృద్ధికి తోడ్పడడం ఈ క్లబ్ ప్రధాన ఆశయాలన్నారు. ప్రతి శనివారం వివిధ అంశాలపై సభ్యులు చర్చలు, గోష్ఠి జరుపుతారనీ, క్విజులు, పోటీలు నిర్వహిస్తున్నారనీ శ్రీ శర్మ తెలిపారు.

తొలుత క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ జె. వి. బి. శాస్త్రి స్వాగతం చెప్పి, ప్రధాన అతిథిని పరిచయం చేశారు.

ప్రాచ్య కళాశాలల విద్యార్థిసంఘం హెచ్చరిక

హైదరాబాదు, మార్చి 6:

ప్రాచ్య విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రాచ్య కళాశాలల విద్యార్థి సంఘం ఒక పత్రికా ప్రకటనలో విమర్శించింది.

ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీ బి. వెంకట్రామ్ నివాస గృహాలకు ప్రాచ్య కళాశాలల విద్యార్థి సంఘ కార్యకర్తలు ఎన్నో పర్యాయాలు తిరిగినప్పటికీ తమ సమస్యలు తమ సమస్యలుగా చిన్న చూపు చూపటం శోచనీయమనిసంఘం విచారం వెలిబుచ్చింది.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— రామబాణం— సుభాష్, శామ్, కమల్, శోభన, రాజేశ్వర్, శ్రీదేవి. కుక్క కాటుకు చెప్పుదెబ్బ— శాంతి, అలంకార్, సిమ్ థియేటర్. కమలమ్మ కమతం—

గంటల పంచాంగం

1979 మార్చి 7 బుధవారం

శ్రీ శార్వరి యు॥ క్షి॥ మా॥ సం॥ ఫాల్గుణ బహుళ నవమి సా. 12—11, అర్ధ (పూర్వ), పుష్యం సా. 1—50 ల 3—36 మ.

1979 మార్చి 8 గురువారం శుద్ధ దశమి సా. 2—22, అర్ధ ఉ. 7—05, పుష్యం రా. 8—32 ల 10—21 మ.

శివలెంక శంభుప్రసాద్ సంపాదకుడు (1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొరవరిచిన
నరవరయ్రియమను తన మనంబునకగుదా
నొరులంత నవి పేయకనునికి
వరయాణమను పరమ ధర్మపథమిల్ కిల్మిషన్
(మహాభారతము)

శ్రీకాళయుక్త నామ సం॥ ఫాల్గుణ శుద్ధ నవమి బుధవారం

చీనా సేనల ఉపసంహరణ?

చీనా సేనలు ఉపసంహరణ మొదలయినట్లు ప్రభుత్వ వార్తా సంస్థ శిన్‌హువా ప్రకటించింది. ఫిబ్రవరి 17 నాడు తామున్నలక్షలు కున్న లక్ష్యాలు నెరవేరినట్లు చీనాప్రభుత్వం చెబుతోంది. ఈ సంబంధంలో నరిహద్దు సమస్యని గురించి కొన్ని వ్యాఖ్యలు వేరే వెలువడుతున్నాయి. కొన్ని శతాబ్దాలుగా చీనా, వియత్‌నామ్‌ల మధ్య విరోధభావాలు కొనసాగి నవే కనుక సరిహద్దు సమస్య లోనే చీనా, వియత్నామ్ పోట్లాడుతదని కాని, హఠాత్తుగా తుటు చల్లారి పోతాయని తలిసినదని కాని అనుకోనటానికి ఆశిక్షాలి.

కదిరి వ్యవసాయాభివృద్ధి బాంకు సిబ్బంది, రైతులు 15 నుంచి సమ్మె

కదిరి, మార్చి 5: కదిరి పట్టణ వ్యవసాయాభివృద్ధి బాంకు సిబ్బంది సభ్యులు, రైతులు సంయుక్తంగా ఈ నెల 15 నుండి సమ్మె నిరవధికంగా సాగించ తలపెట్టారు. గత 1 నెలకి బాంకు ఉద్యోగులు నిరాహార సమ్మెలో బ్యాడ్జీలు ధరించి బాంకు ఎదుట నినాదాలు జరుపుతున్నారు. మార్చి 14 వరకు బాంకు నినాదాలు, నిరసనలు వ్యక్తం చేస్తూ 15 తేదీనుండి నిరాహారదీక్ష ప్రారంభించాలని వ్యవసాయ బాంకు కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. అధిక సంఖ్యలో రైతులుకూడ బాంకుందోళనకార్యక్రమాల్లో పాల్గొనటకు నిర్ణయించుకున్నారు. రాష్ట్రమందలి రైతాంగానికి బాంకు అభివృద్ధి బుణాలపై వడ్డీరేటు తగ్గించాలని ప్రస్తుతం నిర్వహిస్తున్నదున్న ప్రాథమిక వ్యవసాయ బాంకులను కేంద్ర వ్యవసాయాభివృద్ధి బాంకులుగా మార్చాలనీ బాంకుందోళన కార్యక్రమం ఏర్పాటు తలపెట్టారు.

గ్రామీణ సంస్కృతి వికాస పరిషత్తు

కడప, మార్చి 6: జానపద ప్రజాజీవితంలో కానవచ్చే కోలాటలు, భజనలు, నృత్యాలు, పాటలు, పురాణ పఠనాది కార్యక్రమాలు సంస్కృతి వికాసానికై పెంపొందింపదగిన బాధ్యతస్వచ్ఛంద సాంస్కృతిక సంస్థలపై వున్నదని, జానపద కళలను విస్మరించటం అపచారమని, వీటి పరిరక్షణకు ప్రభుత్వం అన్నివిధాల తోడ్పడాలని కోరుతూ జిల్లా రచయితల సంఘ కార్యదర్శి శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి అన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా నిర్వాటంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర గ్రామీణ సంస్కృతి వికాస పరిషత్ ద్వితీయ వార్షికోత్సవాలకు మాజీ శాసనసభ్యులు శ్రీ బొమ్మిరామారెడ్డి అధ్యక్షత వహించారు.

సంస్కృతి వికాస పరిషత్ అధ్యక్షులు శ్రీ యస్. రామచంద్రారెడ్డి తమ నివేదిక చదివారు.

అధ్యక్షులు శ్రీ రామారెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యుడు డా. రవీంద్ర రెడ్డి, పరపతి సహకార సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. నరసింహారెడ్డి, పలువురు సేవకులు శ్రీ బి. సిద్ధారెడ్డి ప్రసంగించారు.

వివిధ గ్రామీణ పోటీలలో గెలుపొందిన కళాకారులకు పబ్లిక్ ప్రసిక్యూటర్ శ్రీ బి. జయరామరెడ్డి బహుమతులు పంపిణీచేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి బృందం వారు 'పూర్ణమ్మ' బుర్రకథను అత్యంత రంజకంగా వినిపించారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ యువరెడ్డి రామచంద్రారెడ్డి వందన సమర్పణ చేశారు.

మాడశారి సమస్య

(ఈ క్రింది 'మా వూరి సమస్య' సంపాదకవారందరికీ ఒక నెలలోగా పాటు అంధ్రపత్రిక పంపుతాము. పిక్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డుల పంపకి మాత్రమే వ్రాసి పంపవలెను.)

నిరుత్సాహం

ఇక్కడ 3000 మంది జనంవున్నారు. వారిలో 70 శాతం చువుకున్నవారు, కాని గ్రంథాలయంలేక నిరుత్సాహపడుతున్నారు.

ఇంటూరి రాఘవ, గుమ్మడి దుర్రు, వందిగూనం తాలూకా (కృష్ణా)

గోడలు మాత్రమే...

మాతల్లిగారి వివాహానికి 8 సంవత్సరాల ముందు మ్యాటుభవనం వేయడం పెట్టారట. ఆ భవనం గోడలు మాత్రమే వున్నాయి.

ఎన్. వాణి, 4 వ తరగతి, ఆదివాని సమితి, (కర్నూలు)

వైద్యశాల లేదు

12000 మంది పైగా జనంవున్నా మా వూరికి వైద్యశాల లేదు.

జి. శివమూర్తి, 10 వ తరగతి, జి. వ. ఉ. పా, గుండుమాల్, కొడంగల్ తాలూకా (మ. వ.) 509339

గ్రామీణ స్థాయిలో వర్జీనియా పొగాకు కొనుగోలు

గుంటూరు, మార్చి 6: రాష్ట్ర వాణిజ్య పమ్యాన (ఎన్. టి. సి. సహకారంతో పొగాకుబోర్డు గ్రామాలస్థాయి రైతుల నుండి నేరుగా వర్జీనియా పొగాకును కొనుగోలు చేయటం ప్రారంభించింది.

నూరు మిలియన్ల కె. జి. వర్జీనియా పొగాకు పండగలదని అందుల పగం ఎన్. టి. సి. రైతుల నుండి పేరుగా కొంటుందని పని మిలియన్ల కేజీలు సహకార రంగంలో కొనుగోలు అవుతుందని బోర్డు ఛైర్మన్ శ్రీ ఎన్. వజ్రవర్తి తెలియజేశారు.

తూర్పు మహాసభ వాలుగు రోజులకి గ్రామీణ ప్రాంతాలలో 11 కొనుగోలు కేంద్రాలను ఆరంభంగా తెరవడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఆంధ్రలో రైలు మార్గాలు — కొన్ని సూచనలు

తమిళనాడుతో పోల్చినపుడు ఆంధ్ర రైలు మార్గాలు ఎంతో వెనుకబడి ఉన్నాయనడాన్ని ఎవరూ కాదనలేరు. పశ్చిమగా మన రాష్ట్ర ం అభివృద్ధి తన రంగంలో పొందాలంటే మనూరు 1500 కి.మీ. రైలు మార్గాల అవసరం ఉంటుంది.

కర్నూలులోని నందికొట్కూరు మండలి పెనుమూరు రాజాంపేట 300 మైళ్ల దూరాన్ని ఇప్పుడు పోలుచ్చు కాని, రైలులో రాజాంపేట ప్రధానమార్గం మీదుగా జాలారపేట మీదుగా తిరిగి వాడాలి. దీనివలనగాను మనూరు 750 మైళ్లు. తన పొదుపు పనులను కలిపే రైలుమార్గం నిర్మించడాన్ని దేనికి రైల్వేశాఖ తమ విజ్ఞత ప్రదర్శించింది.

ఆ పద్ధతిలోనే ఆంధ్రలో పలు విధిత ప్రాంతాలను కలిపే రైలు మార్గాలు కొన్ని అయినా నిర్మించడం అవసరం కదా?

ఒంగోలు నుండి కడప 180 కి.మీ. కడప నుండి నిడ్జలూరు 110 కి.మీ. గిద్దలూరు నుండి ఒంగోలు 140 కి.మీ. కడప నుండి పెద్దూరు 130 కి.మీ. ఈ మార్గాలను నిర్మించడంవలన ప్రజలకు, పెద్దూరు, కడప, ఒంగోలు—రాష్ట్రం లోని ఇతరాలో 20 శాతం ప్రజలకు రైలు ప్రయాణం సౌకర్యం కల్గుతుంది. ఆంధ్రేతర పల్లెందడంటే ప్రాంతాలకు రైలు లేదు. ఉదాహరణకు తూర్పు, పశ్చిమ గోదావరులు, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలను ముఖ్యపట్టణాలైన ఏలూరు, కాకినాడ, శాంతిపురి, విశాఖపట్నం, శ్రీకాకుళం పట్టణాలను కలుపుతూ కొత్త గూడెం—ఏలూరు 120 కి.మీ., సీతారామపురం— భద్రాచలం 140 కి.మీ. భద్రాచలం — విజయనగరం 280 కి.మీ., ఉదాహరణకు— విజయవాడ 130 కి.మీ., రైలుమార్గాలు నిర్మిస్తే గిరిజనులకు వాగరిక ప్రపంచంతో సంబంధాలు ఏర్పడటంతోపాటు ఏజెన్సీ ప్రాంతాలలో తయారయ్యే జేనె, మైనము, చీపుళ్లు, ఆకులు, కంప, వెదురు వగైరా వస్తువులను మార్కెటు అయి అవుతుంది. ఆంధ్రేతర పుణ్యక్షేత్రాలయిన భద్రాచలం పోతే, యాత్రికులకు మరింత సౌకర్యం కలిగి ఏజెన్సీ ప్రాంతాల్లోని సుందర దృశ్యాలను చూచే అవకాశం ఏర్పడుతుంది. అక్కడ లభించే అపార ఖనిజ సంపదను వెలికితీసే ప్రయత్నాలకు ఈ మార్గాలు దోహదం చేస్తాయి. దీనివల్ల ఖమ్మం, తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలో మనూరు కోటి జనాభాకు రక్షణా సౌకర్యం కల్గుతుంది మరా.

తమిళనాడులో పోల్చినపే ఆంధ్రలో ఉన్న రైలు మార్గాలు చాలా కొద్ది అని చెప్పవచ్చు. ఇప్పటి అటు గుంటూరులో మీదుగా ఇటు గిడుగువాడ మీదుగా వెళ్తూ దక్షిణాది వారైన తమిళ, కర్నాటక, కేరళవారికి ఎక్కువ ఉపయోగపడుతున్నాయి గాని 5 కోట్ల ఆంధ్ర ప్రజలకు ఏ విధంగాను సహాయ పడటం లేదంటే అతిశయోక్తి కాదనుకుంటాను.

తమిళనాడులోని ప్రతి జిల్లా ముఖ్య పట్టణాలకి రైలు మార్గం ఉంది. అలాగే పడుపోయాలు ఆంధ్రకు ఇంతవరా కేవు. దక్షిణమధ్య రైల్వేపరుగ్రైవ్ దివిజను ఏర్పరిచి తెలుగువారి కష్టాలు మార్చాలం అంతా తీర్చటం జరగలేదు.

నడుంకైనా వంతెనలు, మారుమూల గ్రామాలకు బస్సులు, దూర ప్రయాణాలకు రైళ్లు ఏర్పడినవాడే ఏ దేశమైనా అభివృద్ధి చెందుతుంది.

రాష్ట్ర లోని ప్రజా వాయువులు ఎప్పటికైనా ఆంధ్రదేశ చిత్రపటాన్ని పరిశీలించి, అభివృద్ధిగంచేసి ఆత్మాహుతి అయిన అమరజీవి పొట్టి శ్రీరాములుగారి పల్లు పట్టిన ఈ రాష్ట్రానికి ఒక్కొక్క నాయకుడు ఒక పెంటిమీటరు పురోగతికి పాటుపడితే వారికి తృప్తి కల్గుటమేగాక, దేశం మొత్తంలో మన రాష్ట్ర ం అగ్రస్థానం సహిస్తుందనటంలో సందేహం లేదు.

—పిడుగు రామలింగయ్య.

చిత్రసమీక్ష

తుక్కు కాటలతు చెప్పుటెబ్బ

మాధవి ఉత్తమ నటి. అతని కాలంలోనే నటనలో ఉన్నత శిఖరాలకు అమె చేరుకోగలిగింది. కనుచూపు జనలికతోనే పాత్రధారులను వ్యక్తం చేయగలదేమో, ఏ పాత్రయినా, పోషించగల ప్రతిభ ఆమెకు వుండడం యిందుకు కారణమని చెప్పవచ్చు. గొప్పదైన ఇంటర్వెంచనల్ భారి తెలుపు నలుపు చిత్రం "కుక్కకాటుకు చెప్పు దెబ్బ" మాధవి నటనా ప్రావీణ్యానికి పరీ మంచి తార్కాణం. చివుకుల పులుసొట్టు తెలుగుకథ ఆధారంగా తీసిన ఈ చిత్రంలోని కథ యీవటూ మాధవి ధరించిన పార్వతి పాత్ర చుట్టూ తిరుగుతూంది. కొద్దిపాటి పిసుపు పదుపు కున్న పార్వతి కుటుంబరావు మాస్టారి కూతురు. నవతన వంధదాయాలు, భారత, భాగవత, రామాయణాలు ఆమెకు పాఠాలున్నాయి. వాటిని గురించి ఎడురిచ్చిన రిటైర్డ్ జడ్జి మందర్రామయ్య గారితో చర్చలు జరుపుతూ వుంటుంది. రామాయణంలో సీత అగ్ని ప్రవేశం చేసినప్పుడు రాముడు కూడా చేసి వుండాల్సింది కదా అని ఆమె ప్రశ్నిస్తుంది. ఆ ప్రశ్నలో పార్వతి అలోచనా శక్తి యిమిడి వుంది. కుంద్రాయుడ్డు మనవడు శేఖర్ తిరుగుబోతు. అతిగింటే పార్వతికి అసహ్యం.

పార్వతికి సత్యం అనే తుంటరివాడికి పెండ్లి నిశ్చయమవుతుంది. సత్యం ఆమెకు ప్రేమ లేఖలు వ్రాస్తాడు. వాటికి జవాబు యివ్వదానికి తీరా వ్రాసిన తర్వాత వంపించడానికి ఆమె విడిచిపెడుతుంది. "నువుండే చీకటను కోకండి, అక్షు పాటు మొగ్గనూ, శేకుపెడితి పువ్వునూ గుండె దడదడకుంటోంది" అంటుంది తనకు తానుగానే. ఈ పద్యచేశంలో మాధవి నటనకు ప్రేక్షకులు హట్టాన్ అంటారు. ఎంతుకంటే పాట నేపథ్యంలో విన్పిస్తుంది. మాధవి తన విశాల నేత్రాల కదలికలతో అతి వ్యక్తీకరణ చేస్తుంది. క్లైమాక్స్ కాలంలో మంచి ప్రతిభ చూపించిన తర్వాతకు ఊరికి అక్షు మరణం పోలు చేసుకుంటాడు. పార్వతి కన్నీటి మంచి తుడుచుకుంటూ తిరిగి ఇంటికి వెళ్లిపోతుంది. ఇక్కడ ఆమెకు ఆత్మీతిరస్కారం. ఇదివరకు ఆమెకు ఆశ

అమృతాంజన్

జలుబులకు, తలనొప్పులకు, నొప్పులకు ఇంటింటా ఉండవలసిన దివ్య ఔషధము

జలుబులకు తలనొప్పులకు, నొప్పులకు, ఉపశమనం కలిగించే అమృతాంజన్‌ను బాగా ఉన్నచోట కొద్దిగా రాసి ఉద్దండి. దానిలో చేరి ఉన్న వని శ్రేష్టమైన ఔషధాలు నిమిషాలమీద గుణం కలిగిస్తాయని మీరు తెలుసుకొంటారు.

అదేనే పెద్ద సీసాలోను, చిన్న సీసాలోను తక్కువ వెలకు ఇమిరికగా చిన్న డబ్బాలోను లభిస్తుంది.

అమృతాంజన్. 80 సంత్సరాలకు పైబడిన నమ్మకమైన దివ్య ఔషధము

అమృతాంజన్ లిమిటెడ్

AM 1909 Tel



ఇటీవల అనంతపురం జిల్లా కెమిస్టుల, డ్రగ్గిస్టులసంఘం సమావేశంలో శ్రీ పి. శేషాంజనేయులు స్వాగతం పలుకుతున్న దృశ్యం. మాజీ అధ్యక్షుడు శ్రీ ఎన్. వి. సుబ్బయ్య, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. కోదండరామ్, శ్రీ జి. పి. రామయ్య, కార్యదర్శి శ్రీ రంగియ్య చిత్రంలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆఫీస్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆర్. & బి. డివిజన్, గుంటూరు — 4.

ముఖ్యమైన వంతెనపై టోల్ వసూలు లీజు బహిరంగవేలం ప్రకటన

అమ్మకం ప్రకటన నెం. ఏ 7/3129/79 తేది 24-2-79

1. ఈ క్రింద తెలియపర్చిన వంతెనవద్ద 1979-80 అనగా తేది 1-4-79 నుండి 31-3-80 వరకు టోలు మంకం వసూలు చేసుకొనే హక్కును 1851 ఇండియన్ టోల్సు ఆక్టు మరియు 1884 ఇండియన్ టోల్సు ఆక్టులో పొందు పరచిన నిబంధనలకు లోబడి ఈ క్రింది పట్టికలో తెలియపర్చిన ప్రదేశములో బహిరంగవేలములో విక్రయించబడును.

ఆసక్తిగల పాటదారులు, వేలము సమయములో బహిరంగ వేలమును నిర్వహించే అధికారికి మోతుబరి సర్టిఫికేటు, ఆదాయ పన్ను చెల్లించిన సర్టిఫికేట్లు దాఖలు చేసుకొని ధరావతు నిమిత్తం రు. 3600 లకు రెవెన్యూ డిపాజిట్స్ (ఆర్. అండ్. బి), గుంటూరు వారిపేర్న, ఏదేని షెడ్యూల్డ్ బేంకు జిల్లా ట్రెజరీలో జమచేసిన చలానులను, దాఖలు పర్చుకొనవచ్చును. చలానాలకు బదులు నగదు, లేదా వడ్డీ లాభించే సెక్యూరిటీలు మొదలైనవి అంగీకరించబడవు.

2. ఈ విషయమై పూర్తి వివరములను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి కార్యాలయం, ఆర్. అండ్. బి, సంటూరు — 4 నుండి అన్ని పని రోజులలో, ఆఫీసు పనివేళలో తెలుసుకొనవచ్చును.

3. విజయము పొందిన పాటదారుడు, అమ్మకము ఖరారు పర్చిన 10 రోజులలోగా పాట మొత్తములో పాల్గొన వంతును సెక్యూరిటీ డిపాజిటుగా, సంతృప్తికరంగా నిబంధనలు పాటించుట కొరకు జమచేయవలెను.

4. ఆసక్తిగల పాటదారులు ప్రభుత్వము ఎప్పటికప్పుడు నిర్ణయించిన టోల్ అమ్మక నిబంధనలకు మరియు అమ్మకము నిర్వహించే అధికారిని తిరిగి ప్రశ్నించుటకు, వేలంకాని నిర్ణయాలకు లోబడి ఉండవలెను.

5. అమ్మకము నిబంధనలను గడచిన సంవత్సరము క్రమంగా జమచేసిన టోలు మొత్తములో పాల్గొన వంతును సెక్యూరిటీ డిపాజిటుగా, సంతృప్తికరంగా నిబంధనలు పాటించుట కొరకు జమచేయవలెను.

6. ఈ దిగువ షెడ్యూలు యివ్వబడిన నిర్ణీత టోల్సును విజయము పొందిన పాటదారులు నిర్ణీత వంతెనలవద్ద వసూలు చేసుకోవలెను.

7. విజయము పొందిన పాటదారులు వంతెన లీజు హక్కును మరియు ప్రభుత్వము ఎప్పటికప్పుడు జారీచేయు ఉత్తర్వులకు లోబడి ఉండవలెను.

8. విజయము పొందిన పాటదారుడు వాస్ జడిషియల్ స్టాంపు కాగితముపై లీజు డీడ్ వ్రాసి తన స్వంత ఖర్చులపై అమ్మకము ఖరారు ఉత్తర్వులు అందిన నెలరోజులలోగా రిజిస్టరు చేసి యివ్వవలెను.

9. అన్ని హక్కులు ఈ క్రింది సంతకపుదారునికి చెంది ఉన్నవి. వీనిని అతిక్రమించినచో ధరావతును భుక్తపరచుకోబడును.

క్ర.సం.	వంతెనపేరు	సెక్షన్సు చెల్లించ వలసింది	అమ్మకం తేది	అమ్మకం స్థలం	ధరావతు	అమ్మకం నిర్వహించు అధికారి
1.	గుంటూరు — పర్చూరు రోడ్‌లో పెద నందిపాడు గ్రామం సమీపంలో (సై. 18/7) కి.మీ. 30/4వద్దగల పల్లపుడవాగు పై గల వంతెన	రు. 50000	14.3.79	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌వారి కార్యాలయం ఆర్.అండ్.బి గుంటూరు	రు. 3600	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆర్. అండ్. బి గుంటూరు

(సం.) ఎం. ఎస్. మూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
ఆర్. అండ్. బి. గుంటూరు — 4. రోడ్సు—బి

షెడ్యూలు

విజయము పొందిన పాటదారుడు 24మే1975 జి. ఒ.(ఎం.ఎస్.నెం.500 రోడ్సు—బి) మనుసరించి వసూలు చేయవలసిన టోల్ రేటు.

క్ర.నెం.	వాహనము తరగతి	టోల్ రేటు రూ. పై
1.	మోటారు సైకిల్ లేదా స్కూటరు	0-50
2.	ఆటోరిక్షా, త్రిచక్ర వాటార్ వెహికల్ లేదా ట్రాక్టరు	1-00
3.	కారు లేదా టాక్సీ	2-00
4.	స్టేషన్ వాగన్ లేదా జీప్	3-00
5.	బస్సు	5-50
6.	లారీ లేదా ఇతర భారీ వాహనము	5-00

గమనిక:— 1. ఏ వాహనమునకు గాని ట్రెయిలరు జతపర్చినట్లయితే, రెండు రెట్లు లారీ వసూలుచేయబడును.

2. ఒకే వాహనము రోడ్డు లేదా వంతెనను ఒక రోజులో ఒకటికంటే ఎక్కువ సార్లు క్రాస్ చేసినట్లయితే ఒకటిన్నర రెట్లు పన్ను చెల్లించవలసి ఉండును.

(సం.) ఎం. ఎస్. మూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
ఆర్. అండ్. బి. గుంటూరు — 4.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 35867

చరన్‌సింగ్‌కు సభాపతి సలహా

న్యూఢిల్లీ, మార్చి 6:

బడ్జెటు ప్రతిపాదనల లీక్ అయినట్లు కాంగ్రెసు సభ్యులు శ్రీ వయులార్ రవి చేసిన ఆరోపణలపై వ్యాఖ్యానించవలసిందిగా లోక్‌సభ సభాపతి శ్రీ కె. ఎస్. హెగ్డే నేడు ఉప ప్రధాని శ్రీ చరన్‌సింగ్‌ను కోరారు.

శ్రీచరణసింగ్ పార్టీ శాసనసభ్యుడు బ్యాంకు డైరక్టర్లసమావేశంలో "హాట్లాడుతూ "కులక్ బడ్జెటు" అన్న విమర్శనను తిరస్కరించారు. ఎవరువలపై సుంకం తగ్గింపు చిన్న రైతులకు మాత్రమే ప్రయోజనకరమని, పెద్ద రైతులకు కాదని ఆయన అన్నారు. చిన్న రైతులకు, కుటీర లేదా పరిశ్రమలకు ప్రయోజనకరమైన పాలా ఇతర ప్రతిపాదనలు కూడా తమ బడ్జెటులో ఉన్నాయన్నారు.

పంజాబు రెవిన్యూ మంత్రి రాజీనామా

చండీగఢ్, మార్చి 6:

పంజాబు రెవిన్యూ మంత్రి శ్రీ జీవన్ సింగ్ ఉమ్రానంగల్ నేడు తమరాజీనామాను ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్‌కు సమర్పించారు.

దానిని పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని జవాబు చెప్పారు.

ఆకాశవాణిపై లిమాయే ఆరోపణలు అసత్యం: అద్వాని ఖండన

భటిండా, మార్చి 6: ఆర్. ఎస్. ఎస్ మాజీ జనసంఘం సభ్యులు పలుకుబడి పెరగడానికి ఆకాశవాణి దూరదర్శిని సాధనాలుగా వినియోగించబడుతున్నవని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే చేసిన ఆరోపణ నిరాధారమైనదని రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ ఎల్. కె. అద్వాని మొన్న శుక్రవారం జరిపిన పత్రికాగోష్ఠిలో చెప్పారు.

ఆకాశవాణి దూరదర్శిని స్వతంత్రంగా పనిచేస్తున్నవని ఉన్నత ప్రమాణాలను నిలబెడుతున్నవని అన్నారు.

గత ఏడాదిన్నరగా శ్రీమతి ఇందిరాగాంధి చేస్తున్న ప్రచారానికి శ్రీ లిమాయే ఆరోపణ ప్రతిధ్వని మాత్రమేనని అద్వాని తేల్చాన్నారు.

శ్రీ లిమాయే చేసిన ఆరోపణకు సమాధానంగా శ్రీ ఎల్. కె. అద్వాని నిన్న ఢిల్లీలో ఒక ప్రకటన చేశారు.

పార్టీ సహచరుడైన శ్రీ మధులిమాయే పంటిమీద బహిరంగ వివాదానికి తలపడేందుకు నేను సిద్ధారణంగా ఇష్టపడను. కాని రేడియో సమాచార శాఖ మంత్రిగా నాకు అధికార ప్రచార యంత్రాంగం విషయంలో బాధ్యత ఉన్నందున వాస్తవాలను వెల్లడించవలసి ఉంది.

ఆర్. ఎస్. ఎస్. ప్రచారం ఇప్పటానికి నేను ప్రభుత్వ ప్రచార సాధనాలను బాహాటంగా వినియోగిస్తున్నానని శ్రీ లిమాయే గత శుక్రవారంనాడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో ఆరోపించినట్లు తెలిసింది.

ఆర్. ఎస్. ఎస్. పట్ల ఆకాశవాణి దూరదర్శిని దురభిమానంతో పనిచేస్తున్నదని ఆరోపించడం ఇదే ప్రథమంకాదు. జనతా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కాంగ్రెసు (ఐ) సి. పి. ఐ. లు ఇదే ప్రచారం చేస్తున్నాయి. కాని ఈ ఆరోపణను కాంగ్రెసు (ఐ) సి. పి. ఐ. గాని లిమాయేగాని వారి మిత్రులు గాని తేలా మాత్రమేనా రుజువు చేయలేదు.

రాజకీయంగా ఇతరులను అప్రతిష్ఠపాలు చేసే తలంపులో యిటువంటి ఆరోపణలకు పూనుకున్నందు వల్ల వాకు గాని ప్రభుత్వానికి గాని మంచిదికాదు. ఆర్. ఎస్. ఎస్. తో సంబంధాలు కలిగి ఉన్నందుకు నేను గర్విస్తున్నాను. ఎలాంటి ఒత్తిడి కూడా నన్ను మార్చజాలదు.

అయితే ప్రభుత్వ ప్రచార సాధనాలు రాజకీయ తదితర ప్రయోజనాలకు వినియోగ పడకుండా చూచేందుకు నేను నిరంతరం కృషి చేస్తున్నాను.

టీచర్ల ప్రదర్శన నిర్ణయంపై పునరాలోచన: విద్యామంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 6: ఉపాధ్యాయులకానికి సంబంధించిన అన్ని సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి న్యాయం చేకూరుస్తుందని, ఇప్పటికే అనేక సమస్యలను పరిష్కరించి ఉన్నామని, కావున ఈ నెల 20వ తేదీన జరుగ తలపెట్టిన జిల్లా అసెంబ్లీ ప్రదర్శన నిర్ణయంపై పునరాలోచన చేసుకోవాలని విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ నిన్నక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పట్టణ యూనిట్ ఆధ్వర్యాన రేపు రోజంతా జరిగిన ప్రథమ విద్యా వైజ్ఞానిక సమావేశాల ముగింపు ఉత్సవంలో ప్రసంగిస్తూ, అధికార యంత్రాంగంలో నిబంధనలు, ఆడ్డంకులు తగ్గించి సార్వత్రీకరించుకొనవలసి ఉన్నదని, ఎక్కువగా సమస్యలకు ఇదే కారణమని విద్యామంత్రి అన్నారు. విద్యా వ్యాపారంగా నిర్వహించే సంస్థలపై చర్యలు తీసుకొనవలసి గలమని మంత్రి పునరుద్ఘాటించారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య యువజనాని — వారు వర్తమాన గల నిర్మాణంలో సమాన భాగస్వామ్యం ఉండాలని, అదే వారిదిగా విద్యారంగానికి సంబంధించిన అన్ని స్థాయిల్లో ఉండేటి మధ్య సమన్వయం సమకూర శాదిగా సమన్వయం అవసరమని అయన అన్నారు.

సభకు శాసనమండలి సభ్యుడు శ్రీ వారాపు బాలకృష్ణమ్మ అధ్యక్షత వహించగా, పట్టాలు తెచ్చే కుంటు అనుభవం గల ఉపాధ్యాయ ప్రతినిధులలో చర్చలు జరపాలని కోరారు. శ్రీ మంత్రివాడ గోపాలకృష్ణమూర్తి వినతిపత్రం సమర్పించారు. శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ప్రసంగిస్తూ 66 లో ఐ. ఎల్. ఒ. చేసిన కేంద్రప్రభుత్వ ప్రతినిధులు ఆమోదించిన సూచనలపై చర్చలు తీసుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యుడు శ్రీ డి. శివరామరాజు మాట్లాడుతూ, పి. ఎల్. సెలవు అధికం చేయాలని కోరారు. శాసనమండలి సభ్యుడు శ్రీ ఎం. జి. మహాలక్ష్మరావు ప్రసంగిస్తూ మునిసిపల్ స్కూళ్ల యాజమాన్యాన్ని పంచాయితీరాజ్యా కిందకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అక్కా అధ్యక్షుడు శ్రీ కె. రాజగోపాలరావు ఆధ్వర్యం సంఘం అధ్యక్షుడు శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు కార్యదర్శి శ్రీ డి. శామ్యూల్ ఉపాధ్యాయ ఎడిటర్ శ్రీ గణేశం నాగేశ్వరరావు డి. ఇ. ఒ. శ్రీ జి. సి. రంగనాయకులు పాల్గొన్నారు.

సదస్సు ఉదయం సమావేశములు మునిసిపల్ శాసనమండలి శ్రీ వట్టి నాగేశ్వరరావు ప్రారంభించారు. మధ్యాహ్నం విద్యాగోష్ఠి రాత్రి శ్రీ జ్ఞానాపి సమావేశం జరిగాయి.

ఉపాధ్యాయులకు సమస్యలలో ఇంకా స్థలాలు యిచ్చారని, అవి ఇప్పటి 1972 సమస్యలలో [illegible] ఉంటే వలన ఉపయోగ ప్రస్తు పంచాయతీ రిగ్రి [illegible] రీడు [illegible] విద్యాశాఖ [illegible] పట్టణాలు తీర్చకోవాలని [illegible] మునిసిపల్ శాఖలకు కోరింది.

[illegible] విద్యా [illegible] వెంటనే [illegible] చెప్పడు [illegible] విద్యాంగాన్ని [illegible] ఉపాధ్యాయులు [illegible] విద్యా [illegible] అధ్యయనాలు [illegible] పరిశోధన [illegible] చర్చలు చేయాలని, [illegible] ఉపాధ్యాయ [illegible] ఉపాధ్యాయులు [illegible] ఉపాధ్యాయులు [illegible] పేరుగా [illegible] వెనక వెట్టాలని మంత్రిని విద్యామంత్రిని కోరింది.

యువకులకు చైనా నాయకుని విజ్ఞప్తి

హాంకాంగ్, మార్చి 6:

పునరుద్ధరింపబడిన ప్రజాస్వామ్య హక్కులను యువకులు సక్రమంగా వినియోగించుకోవాలని చైనా ఉపప్రధాని శ్రీ వాంగ్‌రెన్‌చోంగ్ కోరారు. యకానాన్‌లో ఒక యువజనుల సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీమతి చియాంగ్ మావో అధికారంలో ఉన్నప్పుడు 1976 నం. మాండు దేశంలో ప్రజాస్వామ్య హక్కులు మృగ్యమయాయని, 'ఇప్పుడు పునరుద్ధరింపబడిన ఈ హక్కులను వది లంగా కాపాడుకోవాలని ఆయన కోరారు.

దేశ ఆధునీకరణ కార్యక్రమానికి చేయూత నివ్వవలసిందిగా శ్రీ వాంగ్ యువకులను కోరారు. దేశ విస్తీర్ణంలో 60 శాతం ఉన్న నరిపాడ్డు రాష్ట్రాలలో జనాభా అతి వల్లగా ఉన్నదని, ఆ ప్రాంతాల్లో ప్రజలు స్థిరపడి, అటవీ వనరులను వినియోగించుకొనకపోతే ఆధునిక సౌకర్యాలు రాష్ట్రాన్ని నిర్మించడం సాధ్యం కాదు ఆయన అన్నారు.

మాస్కోలో ఒలింపిక్స్ బాలల చిత్రకళా ప్రదర్శన

మాస్కో, మార్చి 6:

వచ్చే సంవత్సరం జరిగే ఒలింపిక్స్ ఆటలకు మాస్కోకు, ఇతర రష్యా నగరాలకు 60 లక్షల మంది పర్యాటకులు, ఆ ట్రాఫిక్‌ను కంట్రోలు చెయ్యటానికి రష్యా ప్రతిపాదన అదనంగా ఒక రైలు బండిని నడుపుతారు. దీనితోబాటు బాలల అంతర్జాతీయ సంవత్సరం సందర్భంగా ఒక బాలల చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ప్రాంతం ఆధ్వర్యంలో జరుగుతుంది. మాస్కో ఆర్ అకాడమీలో జరిగే ఈ ప్రదర్శనలో ఉత్తమమైన చిత్రకళా ఖండాలకు బహుమతులు ఇస్తారు.

ముర్రార్జీపై హక్కుల తీర్మానం: తిరస్కృతిపై చర్చకు నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 6:

ప్రధాని శ్రీ మొరార్జీపై ఇందిరా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఏ. పి. శర్మ ప్రతిపాదించిన కోరిన హక్కుల తీర్మానాన్ని అనుమతించాలా వద్దా అనడం గురించి చర్చకు రాజ్యసభ అధ్యక్షుడు శ్రీ బి. డి. జత్తి తిరస్కరించారు.

ప్రశ్నల సమయానికి సంగిసిన వెంటనే శ్రీ ఏ.పి. శర్మ, తమ తీర్మానం గురించి ప్రసంగించారు. రాజ్యసభ అనే వ్యవస్థను తాను వ్యతిరేకిస్తున్నారు. రాజ్యసభ లోపల తమ పార్టీకి మెజారిటీ వచ్చినప్పుడు ఈ విషయము పరిశీలిస్తామన్న జనవరి 15వ తేదీన లోక్‌సభలో పత్రికా విలేకరులతో అన్నారని, ఇది సభా హక్కులకు భంగ కలిగించిన విషయమని శ్రీ శర్మ అన్నారు.

తమ తీర్మానం అంగీకరించక పోతే, దీనిపై సభలో చర్చ జరగాలని ఆయన కోరారు. అంతేగాక శ్రీ జత్తి ఇందుకు తిరస్కరించారు. అజెండాలో తర్వాతి అంశాన్ని చర్చకు తీసుకున్నారు.

శ్రీ శర్మ వాదాన్ని శ్రీ పి. కె. ముఖర్జీ సమర్థించారు. ప్రధాని దయా దాక్షిణ్యాలపై రాజ్యసభ మనుగడ ఆధారపడి లేదని, రాజ్యాంగం ప్రకారం రాజ్యసభ ఏర్పడిందని ఆయన అన్నారు. ఆ అంశంపై హక్కుల తీర్మానం గురించి తమ పార్టీ పట్టుబడుతుందని శ్రీ ముఖర్జీ చెప్పారు.

ఇది ఇంత తేలికగా త్రోసి పుచ్చవలసిన తీర్మానం కాదని ఆయన అన్నారు.

మొదటి కాన్పులో 4 గురు మగపిల్లలు

నాగపూరు, మార్చి 6:

ఇక్కడ ప్రభుత్వ మెడికల్ ఆస్పత్రిలో ఒక స్త్రీ మొదటి కాన్పులో 4 గురు మగ పిల్లలను ప్రసవించింది. ఒక్కొక్కరు ఒక కే. గ్రా. బరువు ఉన్నారు. కార్మిక కుటుంబంలో నుంచి వచ్చిన ఈ తల్లీ పిల్లల పరిస్థితి సంతృప్తికరంగా ఉందని ఆస్పత్రి అధికారులు తెలిపారు.

వీరపత్ని సారా అమీన్

నైరోబి, మార్చి 6: ఉగాండా — టాంజానియా సీనలమధ్య ప్రస్తుతం సాగుతున్న పోరాటంలో ఉగాండా అధ్యక్షుడు శ్రీ ఆమీను రెండవభార్య శ్రీమతిసారాకూడా పాల్గొంటున్నట్టు కంపాలా రేడియో ప్రకటించింది.

మహిళా సైనికదళానికి ఆమె నాయకత్వం వహిస్తున్నదని, అతికష్ట మైన ఒక కార్యక్రమాన్ని ఆమె కొద్దిరోజుల క్రితమే నిర్వహించారని రేడియో తెలిపింది. ప్రస్తుత యుద్ధం సందర్భంగా ప్రెసిడెంట్ ఆమీను తన కుటుంబాన్ని భద్రతకోసం విదేశాలు పంపేశారని వచ్చిన వార్తలను ఖండించేందుకు ప్రభుత్వ రేడియో ఈవిధంగా పేర్కొన్నది.

జర్నలిస్టుల ట్రిబ్యూనల్ బిలు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 6:

వార్తాపత్రికలలో పనిచేసే జర్నలిస్టులు, నాన్—జర్నలిస్టులకు వేతన మండలులస్థానే ట్రిబ్యునళ్లను నియమించేందుకు వుద్దేశించిన బిల్లును నిన్న రాజ్యసభ ఆమోదించింది.

ఈ బిల్లును ఫిబ్రవరి 21 నే లోక్‌సభ ఆమోదించింది.

శ్రీ డి. జి. పాలేకర్ వర్కింగ్, నాన—వర్కింగ్ జర్నలిస్టులకు ఒకే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారు.

ఖైతాన్ ఖైతాన్ ఖైతాన్ ఖైతాన్

5 సంవత్సరముల గ్యారంటీ

అన్నతి కొదువము

నాతూలాల్‌జీ & కంపెనీ
నిజాంషాహి రోడ్
హైదరాబాద్—500001.

ADWAVE/KF/276 Tel

మీకు గుర్తులేదా?

పళ్లు, చిగుళ్ల ప్రపంచంలో ఒక కొత్త అద్భుతం

ఫ్లోరైడ్‌తో

ఫోర్‌హెన్స్ టూత్ పౌడర్

ఫ్లోరైడ్‌యుక్త ఫోర్‌హెన్స్ టూత్ పౌడర్ నిజంగా అద్భుతమైన టూత్ పౌడర్. ఇది అద్భుతమైనది. నురుగు నిచ్చేది. మిత్రబిది మరియు మృదువైనది. నియమానుసారం దీన్ని ఉపయోగించడం వల్ల పళ్లకు పరిశుభ్రత, చిగుళ్లకు మాలిష్ లభిస్తుంది. దాని ఫలితం గట్టి పళ్లు, ఆరోగ్యమైన చిగుళ్లు!

ఫోర్‌హెన్స్ టూత్ పౌడర్‌ను నియమానుసారం ఉపయోగిస్తే పళ్లు, చిగుళ్ల బాధలు ఉండవు. దంత వైద్యుడు సృష్టించిన ఫోర్‌హెన్స్ టూత్ పేస్ట్ ఉత్పత్తి రాయలే దీనిని కూడా ఇప్పుడు తయారు చేశారు.



180 గ్రా., 90 గ్రా., 45 గ్రా. డబ్బాలలో లభిస్తుంది.

187 F 152 Tel.

బ్రూక్ బాండ్ గ్రీన్ లేబిల్

3 తరాల వారికి అదే కమ్మని రుచి

గ్రీన్ లేబిల్ : అనేక సంవత్సరాల నుంచి బామ్మగారు దాన్ని ఉపయోగిస్తున్న విధం.

గ్రీన్ లేబిల్ : అమ్మ దాన్ని ఉపయోగిస్తున్న విధం

అదే గ్రీన్ లేబిల్ : పిండు పెట్టుకొని విధం మరియు పిండు ఉపయోగించే విధం.

మూడు తరాల వారికి అభిమాని కావడంలో ఆశ్చర్య పడనవసరం లేదు. మరియు ఈ రోజు అందుకే అధికంగా అమ్ముడవుతుంది



ఎల్లప్పుడూ శ్రేష్ఠమైనది, స్ట్రాంగైనది

OBM 5709A/TEL

కొత్త పన్నులు లేని ఒరిస్సా బడ్జెట్

భువనేశ్వర్, మార్చి 6:

ఒరిస్సా ఆర్థికమంత్రి డా. రాంప్రసాద్ మిశ్రా 1979—80 సంవత్సరానికి కొత్త పన్నులు లేకుండా బడ్జెటును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అంటే ఉన్న పన్నులు మినహా, పన్నుల రేట్లను పెంచడం ద్వారా రు. 27.12 కోట్ల మేరకు ఆదాయం పెరుగుతుందని ఆయన సమీకరించుకోదలచారు.

షేక్ అబ్దుల్లా పై హక్కులభంగం తీర్మానం

జమ్మూ, మార్చి 6:

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లాపై శాసనసభలో హక్కుల భంగం నోటీసు ప్రవేశపెట్టారు.

ముఖ్యమంత్రి స్పీకరును నిందించినందుకు గాను ఈ తీర్మానాన్ని పీపుల్స్ పార్టీకి చెందిన ఒక ఒక సభ్యుడు ప్రవేశపెట్టారు.

సింగరాయ నగర్‌లోని ప్రభుత్వ అమ్మాయి ప్రైమరీ పాఠశాల ప్రథమ వార్షికోత్సవ దినోత్సవాలకు విద్యాశాఖామంత్రి శ్రీ జి. వెంకట్రాం ప్రారంభోత్సవం చేశారు. రెవిన్యూమంత్రి కళకు అధ్యక్షత వహించారు. అలోటీస్ సంఘాధ్యక్షుడు శ్రీ బి. వి. కింగ్, పేరెంట్స్ స్కూల్ అభివృద్ధి సంఘం చైర్మన్ శ్రీ ఏం. రమాకాంతరావు, ఏం.ఎల్.ఏ. శ్రీ విల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. వం ప్రశేఖర రెడ్డి వీరూ చిత్రంలో ఉన్నారు.

ఢిల్లీలో టాక్సీ, ఆటో సమ్మె విరమణ

న్యూఢిల్లీ, మార్చి 6:

గత 3 దినాలుగా ఇక్కడ టాక్సీలు, ఆటోలు కొనసాగిస్తున్న సమ్మె నేటి సాయంకాలంతో ముగిసింది. పెట్రోలు ధర పెంచినందుకు నిరసనగా ఈ సమ్మె జరిగింది. ఢిల్లీ రవాణాసంస్థకు యూనియన్లకు మధ్య ఒప్పందం కుదిరింది.

న్యూఢిల్లీ, మార్చి 6:

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి జెంగుతూరులో జరిగిన కామన్‌వెల్త్ పరిశ్రమల శాఖ మంత్రుల సమావేశానికి హాజరై నేటి మధ్యాహ్నం ఢిల్లీ చేరుకొన్నారు.

భద్రాచలం డివిజన్‌లో భూమి ఆక్రమణలు

భద్రాచలం, మార్చి 6:

ఉభయ కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యంలో భద్రాచలం డివిజన్‌లో గతనెల 27 వ తేదీ నుండి రైతు కార్మిక సంఘాల నాయకత్వంలో భూమి ఆక్రమణలు జరుపబడుతున్నాయి. భూమి ఆక్రమణ కార్యక్రమంలో భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలోని గిరిజన, హరిజన, బలహీనవర్గాలు పాల్గొన్నాయి.

ఈ ఉద్యమంలో యిప్పటివరకు అందిన సమాచారం ప్రకారం మంగువాయి, పొడువు, దుమ్మగూడెం, చర్ల, రేగుబల్లి, రావిగూడెం, శేషపల్లి, నిలకడంతెనంలో సుమారు 277 ఎకరాల భూమిని ఆక్రమించుకొన్నారు.

నూగూరు తాలూకా చర్ల గ్రామంలో భూమి ఆక్రమణలో పాల్గొన్న సుమారు 195 మందిని అరెస్టుచేసినట్లు తెలియవచ్చింది.

భూసంస్కరణల పరిధిలో పాందుపరుపబడి నేటివరకు పేదలకు పంపిణీ కాక, మరియు భూసంస్కరణల చట్టం నుంచి తప్పించుకోజూచిన రైతుల భూములను రైతు కార్మికులు ఆక్రమించుకొని ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారని ఉభయ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ బండారు చంద్రరావు, శ్రీ ఏలూరు శ్రీనివాసరావు తెలియజేశారు. (స్వ. వి.)

భద్రాచలంలో 'జనాభా-లైంగిక విద్య, సదస్సు నిర్వహణ

భద్రాచలం, మార్చి 6:

పట్టణ కుటుంబ సంక్షేమ శాఖవారు "జనాభా మరియు లైంగిక విద్య" పై ఇటీవల జూనియర్ కళాశాల ఆవరణలో సదస్సు నిర్వహించారు.

వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీ కె. మధుశ్రీరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీ ఏ. అయ్యప్ప సంతులు కుటుంబ సంక్షేమం— లైంగిక విద్యపై సశాస్త్రీయంగా వివరించి జనాభా పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై ఎటువంటి పరిణామాలు కల్పిస్తున్నది వివరిస్తూ, లైంగిక విద్య గూర్చి తెలుసుకొనవలసిన ఆవశ్యకత గురించి విశదపరిచారు.

శ్రీయుతులు పలివెల నారాయణరావు, టి. రామచంద్రరావు, డా. రాజేంద్రప్రసాద్, డా. చారుమతి, తాలూకా పౌరసంబంధాల అధికారి శ్రీ ఆనందరావు ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత డా. పి. శంకరయ్య ముఖ్యఅతిథికి స్వాగతం పలికారు. (స్వ. వి.)

రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 6:

ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చిలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి జరిగిందని ఇంధన శాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

బొగ్గు కొరత కారణంగా విద్యుత్ కేంద్రాలేవీ మూసివేయబడలేదని ఆయన అన్నారు.

1994—95 నాటికి అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయటం పూర్తి అవుతుందని ఆయన చెప్పారు.

—:o:—

కరుణానిధిపై చార్జిషీట్

మద్రాసు, మార్చి 6:

అవినీతి నిరోధక చట్టం, భారత శిక్షాస్మృతి నిబంధనల క్రింద నేరాలు కావించినందుకు సి. బి. ఐ. వారు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధిపైన, వారి మంత్రివర్గ అనుచరుడు శ్రీ అన్బిల్ ధర్మలింగంపైన ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.

కాంగ్రెస్‌ల విలీనం సమస్య నెలాఖరుకు ఖరారు

పాట్నా, మార్చి 6:

ఉభయ కాంగ్రెసుల విలీనం ఆలస్యాలు ఈ నెలాఖరుకు రూపు కడతాయని భావిస్తున్నామని కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

కలకత్తా వెడుతూ ఇక్కడ విమానాశ్రయములో ఆగినప్పుడు ఆమె మాజీ కాంగ్రెసు మంత్రి శ్రీ చంద్రశేఖర్ సింగుకు ఈ విషయం చెప్పారు.

విలీనం మాత్రాన్ని వ్యతిరేకించే కాంగ్రెసు నాయకులు కొద్ది మందేనని ఆమె అన్నట్లు శ్రీ సింగ్ చెప్పారు.

విలీనం విషయంలో కొంత ముందుకు పోయామని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దేవరాజ్ సింగ్ ఢిల్లీలో విలేకరులకు చెప్పారు.

ఫిబ్రవరి 27 నుంచి 3 వారాలలోగా విలీనం తదంగం అంతా పూర్తి కావాలనే వైఖరినే తాము అంటి పెట్టుకుని ఉన్నామని ఆయన అన్నారు.

ఉభయ కాంగ్రెసుల విలీనంపై ఒక విధాన ముసాయిదా సిద్ధమైందని దానిని కాంగ్రెసు కార్యవర్గం ముందు ఉంచడం జరుగుతుందని తెలుస్తున్నది.



నల్గొండ జిల్లా కలెక్టరుచే రు. 3 లక్షల రుణాలు పంపిణీ

నల్గొండ, మార్చి 6:

పాడి పశువులు, పంపుసెట్లు, ఆయిల్ ఇంజన్లు, ఎద్దుల కొనుగోలుకై 104 మందికి రు. 3.12 లక్షల రుణాలను నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. అరోరా పంపిణీ చేశారు.

చందూరు రైతు సహకార సంఘం ద్వారా నాగార్జున గ్రామీణ బాంకు ఈ రుణాలను మంజూరు చేసింది. బలహీన వర్గాలకు సహాయం అందిస్తున్నందుకు చందూరు రైతు సేవా సహకార సంఘం యూజమాన్యాన్ని నాగార్జున గ్రామీణ బాంకును కలెక్టరు అభినందించారు.

చిన్న చిన్న ఉద్యోగాల కోసం పట్టణప్రాంతాలకు సరుగుత్తె బదులు గ్రామీణ, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి దారిద్ర్యాన్ని నిర్మూలించటంలో సహాయపడవలసిందిగా యువకులను ఆయన అభ్యర్థించారు.

రిజిస్ట్రేటర్ శ్రీ గోవర్ధన్‌రెడ్డి, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ దామోదర్‌రెడ్డి, నాగార్జున గ్రామీణ బాంకు జిల్లా మేనేజరు శ్రీ రాధాస్వామి ప్రసంగించారు. తొలుత చందూర్ రైతు సేవా సహకార సంఘం మేనేజింగ్ డైరక్టరు శ్రీ ఎం. ఎ. కె. ఘోష్ అతిథులకు స్వాగతం పలికారు.

సుమారు 5 వేల మంది పాల్గొన్న పరీక్షలు సమగ్రపద్ధతిలో
రామభాణం చిత్రానికి మహబూబ్‌నగర్ జిల్లాలో
7,70,000
రూపాయల కలెక్షన్
పంపిణీదారు యం. యస్. రెడ్డి సమర్పకత్వం: వైకుంఠేశ్వరరెడ్డి B.A.

ఆదోనికి రు. 2.42 లక్షల ఖరుచుతో మంచినీటి పథకం

ఆదోని, మార్చి 6:

పెరుగుతూన్న జనాభాను దృష్టిలో యుంచుకొని ఆదోనికి అదనంగా త్రాగు నీటి పథకాన్ని రు. 24.2 లక్షలతో చేపట్టనున్నట్లు ఆదోని మునిసిపల్ కమిషనరు శ్రీ పి. శశశంకర్ తెలిపారు.

గుంటూరు మూసరిం పెండింగు ఇంజనీరు 40 అదనపు కొళాయిలకు మంజూరు చేశారు. సీవేజ్— నల్లాల శుభ్రపరుచుట చేపట్టడానికి మునిసిపాలిటీలో నిధుల కొరత ఉన్నందున కేంద్ర ప్రభుత్వం గ్రాంటుతో చేపట్టబోవుచున్నట్లు తెలియచెప్పారు.

ఆదోని ప్రస్తుత జనాభా ఒక లక్ష. 1895లో పట్టణంలో పీర్ షా జనాభాకు ఎల్లచెరువు నుండి త్రాగు నీరు సరఫరా ఉండి. పరిశ్రమలు, జనాభా పెరిగినందున దిగువ కాలువ నుండి ఊటచెరువుల వద్దనుండి నల్లచెరువుకు నీరు సంప్రదాయపద్ధతిలో పీకము అవలు చేయడం జరిగింది. అదేవంగా మంత్రి రిజర్వాయరు రు. 80 లక్షలతో నిర్మించ నున్నట్లు కమీషనరు తెలిపారు. (స్వ. వి.)

ఆర్. ఎస్. ఎస్. ను నిషేధించేది లేదు

ఇండోర్, మార్చి 6:

దేశంలో ప్రస్తుత పరిస్థితిని బట్టి ఆర్. ఎస్. ఎస్. నిగాని, మరేయితరసంస్థను జాతి నిషేధించవలసిన అవసరం లేదని హోం యాంగ మంత్రి శ్రీ పటేల్ విలేకరులకు చెప్పారు.

జనతా పి. లో ఆర్. ఎస్. ఎస్. పై నిరోధం లేదన్నారు. దేశంలో శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదని శ్రీమతి గాంధి చేసిన ఆరోపణ హాస్యాస్పదంగా వుందని, ఇది నిరసటి ఇంటే యిప్పుడే పరిస్థితి ఎంతో మెరుగని శ్రీ పటేల్ అన్నారు.

ప్రదర్శన
క్రియాత్మక ప్రదర్శన - అమ్మకాలు
పాండిచ్చేరి హస్తకళలు
విక్టోరియా టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్,
765, అన్నా శాలై — మద్రాసు.
7 — 10, మార్చి 1979
ప్రతిదినం ఉదయము 9 గంటలనుండి సాయంత్రము 7 గంటల వరకు.
నిపుణులచేత క్రియాత్మక ప్రదర్శన ఉదయము 10 గంటల నుండి 12 గంటలవరకు, సాయంత్రము 4 గంటలనుండి 6 గంటల వరకు.
చేతి నూలులో అందాల చిమ్మే తివాచీలు, రాతిపాత్రలు, పంగాణి పాత్రలు, అద్దకం గుడ్డలు, వేలితో తయారు చేసిన రకరకాల కాగితం, అక్షరాలు ఇంకా ఎన్నో ఇతరవస్తువులు ప్రదర్శనలో ఉంచారు.
మీకు సుస్వాగతము!
ప్రదర్శన ఏర్పాటు చేసినవారు:—
అఖిల భారతీయ హస్త శిల్ప బోర్డు
భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ.
సహకరించినవారు—
విక్టోరియా టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్. మద్రాసు.
davp 78/548

కొళాయిల వద్ద బిందెల దొంగతనం

ఆదోని, మార్చి 6:

ఆదోనిలో వీధులలో కొళాయిల వద్ద బిందెలను దొంగిలిస్తున్నారాయచూర్ గ్రామం కాపురస్తుడు కురువ లింగప్పను ఆదోని సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట రెడ్డి అరెస్టు చేసి నిందితుని వద్దనుండి రూ. 3,500లు విలువగల బిందెలను, స్వాధీనము చేసుకోవటము జరిగింది. లింగప్ప మీద 19 కేసులు ఉన్నాయని, చిన్న పిల్లలను మభ్యపెట్టి దూరం పిలుచు కొని చెవులకున్న రింగులు, కాళ్ళగజ్జెలు అపహరిస్తున్న ఆదోనివాసి అబ్దుల్

మొదటి బిడ్డ కోసం అవసర పడవద్దు
రెండవ బిడ్డ అప్పుడే వద్దు
కాబోయే తండ్రులు, తల్లులకు మంచి సలహా
మూడవ బిడ్డ ఎప్పుడూ వద్దు
సరయిన సలహాలు, సాధనాలు సమకూర్చేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. మీ సమీపంలోని కుటుంబ నియంత్రణ కేంద్రము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, గ్రామ స్వాస్థ్య సహాయకులు.
ఈవేళే వారిని కలుసుకోండి.
davp 78/538



అన్ని ముఖ్యకేంద్రములలో 8-3-79 నుండి ఉదయం 11-20 నిముషాలకు అడ్వాన్సు బుకింగ్ కలదు.

రేపు రాత్రి (8—3—79) గం. 9—30 లకు శ్రీ భాస్కర చిత్ర వారి 'మావారి మంచితనం' చిత్రంపై విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, యాక్టర్ శ్రీ యన్. టి. రామారావు వ్యాఖ్యానంతో 'వివిధ భారతి' రేడియో కార్యక్రమం వెలువడుతుంది.

ఆడంబరి అబల
ఆడంబరి అరిటాకు
అని భావించే
పాతభావాలపై
తిరుగుబాటు అదే
కుక్కుటకుక్కు
తెప్పుడెబ్బు
నాడు శీలం
రోడుమన్న మగవాడికి
ఆడంబరి బాధిత!
నేడు శీలం
రోడుమన్నమగవాడికి
ఆడంబరి అపరదుర్గ!! అదే
కుక్కుటకుక్కు
తెప్పుడెబ్బు
ఆడుపాపు
అలంకరిగా
ఆరాధించే దేశంలో
పుట్టిన
కీచకులపై పోరాటం
అదే
కుక్కుటకుక్కు
తెప్పుడెబ్బు
మహిళాలోకానికి మణిదీపం!
కుక్కుటకుక్కు
తెప్పుడెబ్బు
లక్ష్మి పిక్చర్స్